ఈనాడు

నిజామాబాద్

గురువారం 17 ఆగస్టు 2017 | 16 పేజీలు

శ్రీరస్తు.. ముహూర్తం మస్తు

నేడు.. రేపు వేల సంఖ్యలో పెళ్లిళ్లు



ఆకాశమంత పందిరి.. బంధువుల కోలాహలం వేదమంత్రాలు.. ముత్యాల తలంబ్రాలు. ఏడడుగులు.. మూడుముళ్లు రెండు జీవితాలు ఒక్కటయ్యే పెళ్లి సంబురం. ఇందుకు మంచి ముహూర్తం కోసం ఎదురుచూస్తారు. అలాంటి శుభఘడియలు రానే వచ్చాయి. అవే శ్రావణంలోని రెండు రోజులు (గురు,శుక్ర). మృగశిర నక్షత్రం.. దశమి తిథితో రావడం గురువారం విశేషం. చివరి శుక్రవారం ఏకాదశి.. శుక్రుడు సౌభాగ్యాన్ని అందించే దినాధిపతిగా రావడం ప్రత్యేకత. ఈ రెండు రోజుల్లో అరుదైన ముహూర్తం ఉండడంతో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పెళ్లిళ్ల సందడి నెలకొననుంది. (వివరాలు... 7లో)

- న్యూస్‌టుడే, నిజామాబాద్ సాంస్కృతికం

ఉల్లి లొల్లి



- ఒక్కసారిగా పెరిగిన ధరలు
- కృత్రిమ కొరతపై అధికార యంత్రాంగం దృష్టిసారించాలి
- కిలో పాతిక దాటింది

న్యూస్‌టుడే, నిజామాబాద్ వ్యవసాయం

నిన్న మొన్నటి వరకు ఆకాశన్నంటిన కూరగాయల ధరలు ఇప్పుడిప్పుడే దిగొస్తున్నాయి.. వంటింట 'ధర'దడ శాంతిస్తున్న క్రమంలో ఉల్లి ఉరకలేస్తోంది.. ఉల్లి లొల్లి చేయడంతో వినియోగదారుడు బిత్తరపోతున్నాడు. వారం రోజుల కిందట కిలో ఉల్లిగడ్డ ధర రూ.15 ఉంటే తాజాగా రెట్టింపు అయ్యింది. టోకు(హోల్‌సేల్) కిలో రూ. 25 పలుకుతుంటే బయట విడి(రిటైల్) ధర రూ.30 చేరింది. ప్రస్తుతం వర్షాకాలంలో ఉల్లి సాగు లేదు..ఉన్న పంట చేతికందాలంటే మరికొంత కాలం వేచి చూడాల్సిందే. దీనిని దృష్టిలో పెట్టుకొని వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. ప్రస్తుతం జిల్లాకు హైదరాబాద్, కర్నూలు నుంచే కాకుండా **(మిగతా 7లో)**

ధరదడ
(రూ. కిలోకు)

ఏప్రిల్‌లో		
రైతు ధర	:	7
మార్కెట్ ధర	:	10
ప్రస్తుతం		
టోకుగా (హోల్‌సేల్)	:	25
విడిగా (రిటైల్)	:	30



జిల్లాలో

- **ఉల్లి సాగు:** 1,200 ఎకరాలు
- **ఉత్పత్తి:** 1.30 లక్షల క్వింటాళ్లు
- **వినియోగం:** 7.5 లక్షల క్వింటాళ్లు

ఈనాడు, నిజామాబాద్, న్యూస్‌టుడే, ప్రగతి భవన్

జనం వద్దకు వెళ్లారు.. కష్టాలు తెలుసుకొన్నారు.. ప్రజాప్రతినిధులు కాదన్నా కదం తొక్కారు.. నేను ఉన్నానని ప్రజలతో మమేకయ్యారు.. పాలనలో ప్రత్యేకత చూపారు.. నాలుగు అవార్డులు అందుకొన్నారు.. అనాథలకు వసతి కల్పించి ప్రేమను చాటుకున్నారు.. ఇలా నిజామాబాద్ పాలనాధికారిగా ప్రజల మనసును చూరగొన్న యోగితా రాణా బదిలీపై వెళ్తున్నారు.



వెళ్తున్నాను

కలెక్టర్ యోగితా రాణా బదిలీ ◆ రెండేళ్లలో తనదైన ముద్ర

◆ ఇన్‌ఛార్జి కలెక్టర్‌గా రవీందర్‌రెడ్డి

జమ్మూకశ్మీర్‌కు చెందిన యోగితా రాణా 2003 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన వారు. 2015 ఆగస్టు 14న జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు.సరిగ్గా రెండేళ్ల తర్వాత బదిలీ అయ్యారు. ఆమెకు హైదరాబాద్ కలెక్టర్‌గా పోస్టింగ్ ఇవ్వగా.. సంయుక్త కలెక్టర్ రవీందర్‌రెడ్డికి కలెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు(ఎఫ్ఏసీ) అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కొత్త కలెక్టర్ వచ్చేంత వరకు ఆయన ఇన్‌ఛార్జి కలెక్టర్‌గా వ్యవహరించనున్నారు. బదిలీ ఉత్తర్వులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆర్పీ సింగ్ జారీ చేశారు.

ప్రత్యేక దృష్టి..

● రెండేళ్ల కాలంలో నాలుగు అవార్డులు సొంతం చేసుకొన్నారు. ● గత ఏడాది హరితహారంలో లక్ష్యానికి మించి మొక్కలు నాటారు..దీంతో గత ఏడాది పంద్రాగస్టు రోజున ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా అవార్డు అందుకొన్నారు. ● ఉపాధి హామీలో ఎక్కువ మంది కూలీలకు పనులు కల్పించినందుకు జాతీయ స్థాయిలో అవార్డు స్వీకరించారు. ● నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో **(మిగతా 7లో)**

చిన్నారుల కంటతడి



బోధన్ పట్టణం : బదిలీ సమాచారం తెలుసుకున్న మానవతాసదన్ విద్యార్థులు దుఃఖం ఆపుకోలేకపోయారు. బోధన్‌లోని శ్రీవిజయసాయి పాఠశాలలో 19 మంది మానవతా సదన్ విద్యార్థులను బోధన్ వసతిగృహంలో ఉంచి కలెక్టర్ చదివిస్తున్నారు. ఆమె బదిలీ అయ్యారన్న విషయం తెలుసుకుని ఆవేదన చెందారు. వారిని ఓదార్చడం పాఠశాల సిబ్బందికి కష్టమైంది. ఫోన్‌లో మాట్లాడించి నచ్చజెప్పారు.

అనాథలకు అమ్మ

అనాథ పిల్లలను అక్కున చేర్చుకొన్నారు. డిచ్‌పల్లిలో మానవతా సదన్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో 68 మంది పిల్లలకు వసతి కల్పించారు. వారికి విద్యను అందిస్తున్నారు. సదన్‌లో ఉన్న పిల్లలు కలెక్టర్‌ను అమ్మగా పిలుస్తున్నారంటే ఎంత మమకారం చూపారో అర్థం చేసుకోవచ్చు.



సాగరానికి మరమ్మతులు

మెండోరా, న్యూస్‌టుడే: ఉత్తర తెలంగాణ జిల్లాల వరప్రదాయిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవ పథకానికి ఈనెల 10న సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు. ప్రాజెక్టు ఆనకట్ట గుంతలు మయంగా ఉండటంతో అసంతృప్తి వ్యక్తం చేశారు.నిధులు లేని విషయాన్ని అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. నిధులు మంజూరు చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా ప్రాజెక్టు మరమ్మతులకు రూ. 20.24 కోట్లు కేటాయించారు. పోచంపాడ్ చౌరస్తా వద్ద జాతీయ రహదారి 44 నుంచి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు డ్యాం వరకు గల రోడ్డును రూ.1.94 కోట్లతో బాగు చేయనున్నారు. ఆనకట్టపై రూ. 4.64 కోట్లతో తారు రోడ్డు వేయనున్నారు. ఆనకట్ట రెండు వైపులా రక్షణ గోడ నిర్మించడానికి రూ. 8.31 కోట్ల నిధులను కేటాయించారు. ఆనకట్ట మరమ్మతులకు రూ.5.34 కోట్లు ఖర్చు చేయనున్నారు.

వ్యాపారి పరారీ!

- మార్కెట్ మయాజాలంలో మరో మోసం
- కనిపించకుండా వెళ్లిన కమీషన్ ఏజెంటు
- విచారణ జరుపుతున్న అధికారులు

న్యూస్‌టుడే, నిజామాబాద్ వ్యవసాయం

రైతు నిలువు దోపిడీకి నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ మళ్లీ కేంద్రబిందువైంది. ఏటా ఒకరిద్దరి చేతుల్లో మోసపోవడం అన్నదాత వంతవుతోంది. జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానం (ఈ-నామ్) అమలులో దేశస్థాయిలో ఖ్యాతి గడించిన మార్కెట్ యార్డులో స్థానిక రైతులు నిలువున దగా పడ్డారు. మరో కమీషన్ ఏజెంటు గత పక్షం రోజులుగా సుమారు రూ. కోటి బాకీలు పెట్టుకొని కనిపించకుండా పోయాడని ఆలస్యంగా వెలుగుచూసింది. బాధిత రైతులు ఒక్కొక్కరు దుకాణం చుట్టూ తిరిగిన ఫలితం లేకపోవడంతో విషయం అధికారుల వరకు వెళ్లింది. వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామానికి చెందిన బాధిత రైతు సొక్కం మల్లయ్య, అధికారులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.

చాలాకాలంగా నిజామాబాద్ మార్కెట్ యార్డులో మోహన్ ట్రేడర్స్ పేరిట మరో వ్యక్తి వ్యాపార భాగస్వామ్యంలో ప్రవీణ్ కమీషన్ ఏజెంటుగా వ్యవహరిస్తున్నారు. చాలాకాలంగా రైతుల వద్ద వ్యవసాయోత్పత్తులను కొనుగోలు చేస్తూ నమ్మకం ఏర్పర్చుకున్నారు. అలాగే ఈ ఏడు కూడా పసుపు పంట పెద్ద మొత్తంలో కొనుగోలు చేశారు. మార్చి 1న తాను పసుపు విక్రయిస్తే రూ.1.55 లక్షలు ఇవ్వవలసి ఉందని, అందులో రూ. 90 వేలు ఇచ్చి మిగతా మొత్తం బ్యాంకు ఖాతాలో జమ చేస్తానని నమ్మించి పూర్తి పైకం ముట్టినట్లు రశీదు ఇచ్చాడు. రేపుమాపంటూ రకారకాల కారణాలు చెబుతూ కాలం వెళ్లదీశాడు. గత పక్షం రోజుల నుంచి చరవాణి తీయడం కూడా లేదు. దీంతో అనుమానం వచ్చి దుకాణం వద్ద, తెలిసిన అతని బంధువుల వద్ద అచూకీ కోసం ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో మార్కెట్ కార్యదర్శి స్వరూపరాణికి ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. తనతోపాటు మరికొందరు తమ గ్రామానికి చెందిన రైతులకు కూడా బకాయి ఉన్నారని మల్లయ్య 'న్యూస్‌టుడే'తో వివరించారు.



అదృశ్యమైన కమీషన్ ఏజెంటు దుకాణం



మల్లయ్య, బాధిత రైతు అంక్సాపూర్

ఖరీఫ్ పంటలకు అవస్థలు

ఖరీఫ్ పంటకు కనీస పెట్టుబడి లేక అవస్థలు పడుతున్నామని, ప్రైవేటుగా వడ్డీకి డబ్బులు తెచ్చుకొని పెట్టుబడి పెట్టామని అనేకమార్లు ప్రాధేయపడినట్లు బాధితుడు వెల్లడించారు. తమను నమ్మించి పూర్తి డబ్బులు ముట్టినట్లు రశీదులు తీసుకొని మోసం చేశాడని వాపోయారు. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు, పోలీసులకు ఫిర్యాదు చేస్తానని వివరించారు. నిందితుడు బయట ప్రైవేటు ఫైనాన్స్‌ల వద్ద, గంజ్ వ్యాపారుల(ట్రేడర్ల) వద్ద పెద్దమొత్తంలో అప్పులు చేసినట్లు తెలిసింది. ఆర్మూర్ డివిజన్‌లోని చాలా మంది పసుపు రైతులకు సైతం బకాయి ఉన్నట్లు ఆరోపణలొస్తున్నాయి. గత ఐదునెలల క్రితం ఓ వ్యాపారి ఉడాయించిన సంఘటన మరువక ముందే ఈసారి కమీషన్ ఏజెంటు కనిపించకుండా పోవడం స్థానికంగా చర్చనీయాంశమవుతోంది.

ఈ-నామ్ అమలైతే ఆన్‌లైన్ చెల్లింపులేవి..?

నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో క్రయవిక్రయాలన్నీ ఈ-నామ్ ద్వారా జరుగుతున్నాయని గొప్పలు చెప్పుకుంటున్న యంత్రాంగం అమలులో అభాసుపాలవుతోంది. వ్యవసాయోత్పత్తుల లావాదేవీలన్నీ ఈ-నామ్ పద్ధతిలో ఆన్‌లైన్ ద్వారానే చెల్లింపులు జరగాలి. 48 గంటల్లో రైతుల ఖాతాల్లోకి వెళ్లాలి. కానీ ఇక్కడ కమీషన్ ఏజెంట్లు రైతులను మభ్యపెడుతూ మోసం చేస్తున్న ఉదంతాలు అనేకంగా వెలుగు చూస్తున్నాయి. బ్యాంకు ఖాతా తెప్పించుకొని డబ్బులు చెల్లించకుండా కొంత నగదు నేరుగా ఇచ్చి పూర్తి చెల్లింపులకు తక్‌పట్టిపై రశీదులు తీసుకోవడం వెనుక దురుద్దేశం ఉందని రైతులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి ఆక్రమాలు గతంలో అనేకమార్లు జరిగిన నేపథ్యంలో ఈ-నామ్ ద్వారా పూర్తి పారదర్శకతతో అమలవుతుందనుకున్న పేరు మంటగలిసింది. ఇప్పటికైనా పూర్తిస్థాయిలో ఆన్‌లైన్ చెల్లింపులు రైతులకు ఎప్పటికప్పుడు చెల్లించేలా చూడవలసిన బాధ్యత అధికార యంత్రాంగం, పాలకవర్గంపై ఉంది.

సంబంధిత కమీషన్ దుకాణాదారుడిపై విచారిస్తాం

స్వరూపరాణి, సెలక్షన్ గ్రేడ్ కార్యదర్శి, నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్‌యార్డు

మోహన్ ట్రేడర్స్ దుకాణానికి సంబంధించిన ప్రవీణ్ అనే కమీషన్ ఏజెంటు తాలుకు లావాదేవీలపై విచారణ చేస్తాం. అతను అదృశ్యమయ్యాడనే విషయంపై అతని కుటుంబసభ్యులతో విచారిస్తాం. రైతుల ఫిర్యాదుతో మర్చంట్ అసోషియేషన్ ప్రతినిధులకు కబురు పంపితే వారు రాలేదు. మళ్లీ వారితో చర్చలు జరిపి బాధిత రైతులకు న్యాయం చేసే దిశగా చర్యలు తీసుకుంటాం. సంబంధిత దుకాణానికి సంబంధించి నగరంలోని గంగాస్థాన్‌లో 240 గజాల స్థలంను మార్కెట్ కమిటీకి తనఖా పెట్టుకోవడం జరిగింది. న్యాయపరంగా తీసుకోవలసిన చర్యలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం.

19 వరకు రేషన్ సరకులు పంపిణీ చేయాలి

ఇందూరు సిటీ, న్యూస్‌టుడే: ఈ నెల 19వ తేదీ వరకు రేషన్ దుకాణాల్లో సరకులు పొందవచ్చని డీసీఎస్‌వో కృష్ణప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల కోటా ఆలస్యం కావడం వల్లే ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. డీలర్లందరు కూడా 19వ తేదీ వరకు సరకులు పంపిణీ చేయాలని సూచించారు.

పట్టపగలే ఇంట్లో చోరీ

రూ.లక్ష సొత్తు, నగలు చోరీ

మునిపల్లి(జక్రాన్‌పల్లి), న్యూస్‌టుడే: పట్టపగలే తాళం పగలకొట్టి ఇంట్లోకి చొరబడిన దొంగలు రూ. లక్ష సొత్తును దోచుకెళ్లారు. ఎస్సై శ్రీధర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. జక్రాన్‌పల్లి మండలం మునిపల్లి గ్రామంలోని టంకసాల సాయారెడ్డి కుటుంబం బుధవారం ఉదయమే ఇంటికి తాళం వేసి వ్యవసాయ పనులకు వెళ్లారు. ఇది గమనించిన దొంగలు ఇంటి తాళం పగలగొట్టి లోనికి ప్రవేశించారు. బీరువాలోని మూడన్నర తులాల బంగారు నగలు, ఆరు తులాల వెండి, రూ.లక్ష నగదు దోచుకెళ్లారు. చుట్టుపక్కన ఇళ్లున్నా ఏ మాత్రం చడీచప్పుడు కాకుండా చోరీ చేశారు. వ్యవసాయ పనులు ముగించుకొని వచ్చిన కుటుంబసభ్యులు చోరీ విషయాన్ని గుర్తించి వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. క్లూస్ టీం వచ్చి ఆధారాలు సేకరించారు. ఘటనా స్థలాన్ని డిచ్‌పల్లి సీఐ తిరుపతి పరిశీలించారు. బాధితుడు సాయారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఈనాడు సినిమాలు

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏసియన్)

స్క్రీన్1: జయ జానకి నాయక 10.40, 4.30, 7.20, నేనే రాజు నేనే మంత్రి 1.30, 10.30(రాత్రి)

స్క్రీన్2: జయ జానకి నాయక 1.35, ఫిదా 4.30, 10.25(రాత్రి), నేనే రాజు నేనే మంత్రి 10.40, 7.25

స్క్రీన్3: లై 10.45, 1.25, 4.20, 7.20, 10.20(రాత్రి)

నటరాజ్ (ఏసియన్ ముక్తా) – నేనే రాజు నేనే మంత్రి
11:15, 2:15 6:15, 9:15

విజయ్ – ఫిదా
11:15, 2:15 6:15, 9:15

లలితామహల్ – జయ జానకి నాయక
11:15, 2:15, 6:15, 9:15

అశోక్ – లై
11:15, 2:15, 6:15, 9:15

దేవి - గౌతమ్‌నంద
11:15: 2:15, 6:15, 9:15

శ్రీదేవి – నక్షత్రం
11:15, 2:15, 6:15, 9:15

తిరుమల – టాయిలెట్–ఏక్ ప్రేమ్‌కథ(హిందీ)
11:15, 2:15, 6:15, 9:15

న్యూస్‌టుడే, నిజామాబాద్ సాంస్కృతికం

పురస్కారం అందజేత



సురేంద్రకుమార్‌కు పురస్కారం అందజేస్తున్న ప్రముఖులు

నాందేడ్, న్యూస్‌టుడే: పుణెలో జీఎస్టీ డిప్యూటీ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న సురేంద్ర కుమార్ డాక్టర్ శంకర్ రావు చవాన్ గురురత్న పురస్కారానికి ఎంపికయ్యారు. బుధవారం నాందేడ్‌కు చెందిన ఆయనకు కుసుమ్‌తాయి ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖులు రాజీవ్ వాగ్మారే, మంతన్ క్రియేటివ్ గ్రూప్‌కు చెందిన దిలీప్ మాహూరే, భాజపా వ్యాపార సంఘం అధ్యక్షుడు దిలీప్ కందుకుర్తే చేతుల మీదుగా పురస్కారాన్ని అందజేశారు.

కలెక్టరేట్ ఎదుట ఆత్మహత్యాయత్నం

నాందేడ్ : నాయగాం తాలూకాలోని గాయరాన గ్రామం నుంచి కలెక్టర్‌ను కలువడానికి వచ్చిన రైతు చందుపవార్ (50) మంగళవారం సాయంత్రం ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యాయత్నంచేశారు. అక్కడే ఉన్న పోలీసులు అడ్డుకుని చికిత్స కోసం ప్రభుత్వం ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా బాధితుడు చందు పవార్ మాట్లాడుతూ..తన పొలాన్ని ఆక్రమిస్తున్నారని పోలీసులకు, కలెక్టరేట్‌లో చాలా సార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. నిరాహార దీక్ష చేసిన సమస్య తీరలేదని వాపోయారు. ఈ మేరకు వజీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

కాంగ్రెస్‌కు కార్పొరేటర్లు గుడ్‌బై

నాందేడ్ సమాచారం

నాందేడ్ : కాంగ్రెస్ చెందిన పలువురు కార్పొరేటర్లు పార్టీకి, పదవికి రాజీనామా చేశారు. బుధవారం ఈ మేరకు కమిషనర్ గణేష్ దేశ్‌ముఖ్‌కు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఎంపీ అశోక్ చవాన్‌కు రాజీనామా పత్రాలను అందజేశారు. ఎంపీ అశోక్ చవాన్‌కు సన్నిహితుడైన కార్పొరేటర్, సిక్కు నాయకుడు సర్‌జీత్‌గిల్‌తో పాటు అయిదుగురు కార్పొరేటర్లు అన్నపూర్ణ ఠాకూర్, కిశోర్ యాదవ్, స్నేహ కేడ్కర్ రాజీనామా చేశారు. ఎన్సీపీ పార్టీకి చెందిన శ్రద్ధా చవాన్, సందీప్ చికిలికర్ సైతం తమ రాజీనామాలను కమిషనర్‌కు అందజేశారు.



రాజీనామా పత్రాన్ని కమిషనర్‌కు అందజేస్తున్న కార్పొరేటర్లు

కార్పొరేషన్ ఎదుట ఆందోళన

నాందేడ్ : నాందేడ్ కార్పొరేషన్ పరిధిలోని 17వ వార్డు పూలే మార్కెట్ నుంచి పావ్‌డేవాడి చౌరస్తా వరకు రహదారి స్థలాన్ని ఆక్రమించడంతో నిత్యం గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతోందని కాలనీవాసులు ధర్నా నిర్వహించారు. కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... సమస్య గురించి చాలా సార్లు కార్పొరేషన్ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. రాజ్‌నగర్, నాగ్‌సేన్ నగర్, చంద్ర గుప్తానగర్ దళిత బస్తీ ప్రాంతాలకు వెళ్లాలంటే ఒకే దారి ఉందని పేర్కొన్నారు. అనేక మంది స్థలాలను ఆక్రమించి వేసిన షెడ్లను తొలగించాలని కమిషనర్ గణేష్ దేశ్‌ముఖ్‌కు వినతి పత్రం అందజేశారు.

శివసేన కార్పొరేటర్ల రాజీనామా

నాందేడ్ : శివసేన పార్టీకి చెందిన కార్పొరేటర్లు వినయ్ గుర్రం, దీపక్‌సింగ్ రావత్, జ్యోతి కేడ్కర్, వైశాలి దేశ్‌ముఖ్ రాజీనామా చేశారు. మంగళవారం సాయంత్రం రాజీనామా పత్రాలను కమిషనర్ గణేశ్ దేశ్‌ముఖ్‌కు అందజేశారు. పార్టీ రాజీనామాలను శివసేన జిల్లాధ్యక్షుడు మిలింద్ దేశ్‌ముఖ్‌కు అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ కలిసి ఆయన ఆధ్వర్యంలో భాజపా పార్టీలో చేరడానికి బయలు దేరి వెళ్లారు.



కమిషనర్ గణేష్ దేశ్‌ముఖ్‌కు రాజీనామాల పత్రాలను అందజేస్తున్న శివసేన కార్పొరేటర్లు

ప్రగతికి వందనం

- 'నుడా' ప్రణాళిక సిద్ధం
- ఇప్పటికే పనులు ప్రారంభం

మున్సిపాలిటీ స్థాయి నుంచి నగరపాలక సంస్థగా మారింది.. తాజాగా నగరాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసేందుకు ముఖ్య మంత్రి కేసీఆర్ ఇప్పటికే ఆమోదముద్ర వేశారు. దీంతో ఇందూరునగరం ప్రగతి ప్రణాళికలను అధికారులు సిద్ధం చేశారు. ఇప్పటికే కొన్ని పనులు ప్రారంభంకాగా.. మరికొన్ని పనులు త్వరలోనే ఆరంభ మయ్యే అవకాశం ఉంది. – న్యూస్‌టుడే, నిజామాబాద్ అర్బన్, కార్పొరేషన్





నుడా రాకతో

నిజామాబాద్ నగరంలోని 50 డివిజన్లతో పాటు నగర శివారు నుంచి 13 కిలోమీటర్ల విస్తీర్ణంలోని ఏడు మండలాల పరిధిలో ఉన్న 59 గ్రామాలను నుడా పరిధిలోకి తీసుకురానున్నారు. నగర జనాభా 3,10,153 ఉండగా నుడా పరిధిలోకి వచ్చిన తర్వాత 4,96,209 కు చేరుకోనుంది. ఇక నుంచి నగరాభివృద్ధి వేగం పుంజుకోనుంది. నిన్నటి వరకు అరకొర నిధులతో సరిపెట్టిన ప్రభుత్వాలు రానున్న రోజుల్లో రూ. వందల కోట్ల నిధులు కేటాయించే అవకాశం ఉంది. వీటితో నగర రూపురేఖలు పూర్తిగా మారనున్నాయి.

ప్రస్తుతం ఇలా

ప్రస్తుతం రూ. 100 కోట్లతో నగరం నడిబొడ్డులో ఉన్న రోడ్లు, మురుగు కాలువలు, సెంట్రల్ లైటింగ్, పార్కులు, మార్కెట్లు, స్మశాన వాటికల రూపురేఖలు మార్చుతారు. రానున్న రోజుల్లో నిజామాబాద్ జిల్లా కేంద్రం ఎలా ఉంటుందనే విషయంపై 'న్యూస్‌టుడే' అందిస్తున్న సమగ్ర కథనం..

మినీట్యాంక్ బండ్‌లా రఘునాథ చెరువు

నిజామాబాద్ నగర శివారులో ఉన్న ఖిల్లా రామాలయం పక్కనే గల పురాతన రఘునాథ చెరువు రూపురేఖలు మారనున్నాయి. మిషన్ కాకతీయలో భాగంగా మినీ ట్యాంక్ బండ్‌గా మార్చేందుకు రూ. 6 కోట్లతో పనులు కొనసాగుతున్నాయి. అదనంగా రూ. 100 కోట్ల నిధుల నుంచి రూ. 10 కోట్లను వెచ్చించి చెరువును ఆనుకొని విశాలమైన ఉద్యానం ఏర్పాటు, చెరువు కట్ట ప్రాంతాన్ని సుందరీకరించనున్నారు. ఇప్పటివరకు జిల్లాకేంద్రంలో నగర ప్రజలు సేద తీరేందుకు కనీస సౌకర్యాలతో ఒక ఉద్యానం లేదు. ప్రస్తుతం హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌ను తలపించేలా ఆర్కిటెక్చర్‌లు నమూనా చిత్రాలను సిద్ధం చేసి దానికి అనుగుణంగా మినీ ట్యాంక్‌బండ్‌ను తీర్చిదిద్దుతున్నారు.


రఘునాథ చెరువు కట్టపై ప్రస్తుతం కొనసాగుతున్న పనులు


రఘునాథ చెరువు కట్ట ఇలా మారనుంది

మార్గం సుగమం

గుంతలతో అడుగేసి అడుగు తీయలేని పరిస్థితుల్లో ఉన్న ప్రధాన రోడ్లు కాస్త ఇక అద్దంలా ప్రకాశించనున్నాయి. నగరంలోని హైదరాబాద్ రోడ్డు, వినాయక్‌నగర్ రోడ్డు, బోధన్ రోడ్డు, వర్ని చౌరస్తా వైపు వెళ్లే రోడ్డు, ఆర్మూర్ వైపు వెళ్లే రోడ్లు అభివృద్ధి చేసేందుకు రూ. 12 కోట్లను వెచ్చించనున్నారు. బస్టాండు నుంచి నాలుగు వైపులా వెళ్లే ప్రధాన రోడ్ల మధ్యలో డివైడర్లు ఏర్పాటు చేసి అందులో అందమైన ఆకారంలో పెరిగేందుకు వీలుగా ఉన్న మొక్కలు నాటనున్నారు. నాలుగు రోడ్ల డివైడర్లతో, అందులో పెరిగే పచ్చని మొక్కలతో నగరవాసులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేలా రూపుదిద్దుకోనున్నాయి.


ప్రస్తుతం హైదరాబాద్‌కు వెళ్లే ప్రధాన రోడ్డు ఇది

సుందరీకరణలో భాగంగా రోడ్డు ఇలా మారనుంది.


విద్యుత్తు కాంతులు

వెలగని వీధి దీపాలు, వంగిపోయిన, తుప్పు పట్టి అంధవికారంగా ఉన్న విద్యుత్తు స్తంభాలు ఇక నుంచి కన్పించవు. నగరంలోని నాలుగు వైపుల వెళ్లే ప్రధాన రోడ్ల మధ్యలో 'బట్టర్ ఫ్లై లైటింగ్' ఏర్పాటు చేయనున్నారు. వీటికి తోడు రోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్‌లు ఏర్పాటు చేసి వాటిపై ప్రత్యేకంగా లైటింగ్ ఏర్పాటు చేయనున్నారు. ప్రధాన కూడళ్లలో వాటర్ ఫౌంటెన్‌లు, అందమైన మొక్కలు, వాటికి 24 గంటల పాటు నీళ్లు అందించేందుకు డ్రిప్ పైపులతో పాటు ఐలాండ్‌లను ఏర్పాటు చేసేందుకు రూ. 12 కోట్లు ఖర్చు చేయనున్నారు.



ప్రస్తుతం నగరంలో ఉన్న విద్యుత్తు స్తంభాల పరిస్థితి


వీధి దీపాలు ఇలా మారనున్నాయి..

మార్కెట్ మారనుంది

మాంసం కొనేందుకు మార్కెట్‌కు వెళ్లితే ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి. కూరగాయల మార్కెట్‌కు వెళ్లితే అడుగేసి అడుగు తీయలేని అపరిశుభ్రత. శిథిలావస్థలో ఉన్న గోడలు, పైకప్పుతో అధ్వానంగా ఉన్న మార్కెట్లకు మహర్దశ రానుంది. వీటికి అందమైన ఆకృతిలో ఉండేవిధంగా భవనాలను నిర్మించనున్నారు. వీక్లి మార్కెట్, అహ్మద్‌పూర ప్రాంతాల్లో కూరగాయలు, మాంసం, చేపల మార్కెట్లను నిర్మించనున్నారు. వీటి కోసం రూ. 5 కోట్లు వెచ్చించనున్నారు.


ప్రస్తుతం మాంసం మార్కెట్ తీరు

ఇలా నిర్మించనున్నారు


వచ్చే ఏడాది మే నాటికి పూర్తి

రూ. 100 కోట్లతో నగరాభివృద్ధి పనులు వచ్చే ఏడాది ఏప్రిల్, మే నెల వరకు పూర్తి చేస్తాం. రెండో విడతలో వచ్చిన రూ. 100 కోట్ల నిధులతో మరో రెండు నెలల్లో కాలనీల్లోని అంతర్గత రహదారులు, ఇతర పనులు సైతం ప్రారంభించి వీటిని వచ్చే ఏడాది డిసెంబరు నెల వరకు పూర్తి చేస్తాం. ప్రస్తుతం నగర వాసులకు కొద్దిగా ఇబ్బందికరంగా ఉన్నా నాలుగు రోజుల్లో భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తి కాగానే అన్ని అభివృద్ధి పనులను ఒకే సారి ప్రారంభిస్తాం. వీటికి అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేశాం.

- బిగాల గణేష్‌గుప్తా, ఎమ్మెల్యే, నిజామాబాద్ అర్బన్

వర్షాకాలం తర్వాత ప్రారంభిస్తాం

నగర సుందరీకరణలో చేపట్టే ప్రణాళిక పనులను వర్షాకాలం పూర్తి కాగానే ప్రారంభిస్తాం. భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తి అయిన తర్వాత ప్రధాన రోడ్లను అభివృద్ధి చేస్తాం. భవిష్యత్తులో రోడ్లను తవ్వకుండా ఉండేలా పక్కా ప్రణాళికతో రోడ్లు నిర్మిస్తాం. వీక్లిమార్కెట్, అహ్మద్‌పూర కాలనీల్లో మార్కెట్లను అభివృద్ధి చేయడంతో పాటు నగరంలోని నాలుగు వైపులా మున్సిపల్ స్థలం ఉంటే ఆయా చోట్ల రెండో విడత వచ్చే నిధులతో మార్కెట్‌లను ఏర్పాటు చేస్తాం.

- ఆకుల సుజాత, నగర మేయర్


విరాళాల చెక్కును అందజేస్తున్న దాతలు

మానవతా సదన్‌కు విరాళాల వెల్లువ

నిజామాబాద్ సిటీ, న్యూస్‌టుడే: అనాథ పిల్లల కోసం కలెక్టర్ యోగితారాణా డిచ్‌పల్లిలో ఏర్పాటు చేసిన మానవతా సదన్ అభివృద్ధి కోసం దాతలు తమ విరాళాలను అందజేస్తున్నారు. మంగళ, బుధవారాల్లో రూ. 2.15 లక్షలు విరాళాలు వచ్చాయి. సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది రూ. 67,500 ఇచ్చారు. ఆఫీసర్స్ క్లబ్ సభ్యులు రూ. 25 వేలు, హార్ట్ ఆఫ్ లివింగ్ స్వచ్ఛంద సంస్థ రూ. 11 వేలు, నవ్యభారతి విద్యాసంస్థల వారు రూ. 51,116, జేసీ రవీందర్ రెడ్డి రూ. 11 వేలు, విజయ్ పబ్లిక్ స్కూల్ వారు రూ. 50 వేల చెక్కును కలెక్టర్ యోగితారాణాకు అందజేశారు. వచ్చిన నిధులను మానవతా సదన్ సొసైటీలో జమ చేస్తామని కలెక్టర్ తెలిపారు. సొసైటీకి అవసరమైన వాటికి నిధులను కలెక్టర్ ద్వారానే ఖర్చు చేయనున్నారు.

నేటి నుంచే మీజిల్స్ రుబెల్లా టీకాలు

- ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు
- సెప్టెంబరు 23 వరకు కార్యక్రమం



నిజామాబాద్ వైద్యవిభాగం, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా తట్టు వ్యాధి నుంచి పూర్తి స్థాయి రక్షణ కల్పించేందుకు మీజిల్స్ రుబెల్లా టీకా మందు వేయనున్నారు. ఇందుకోసం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు. జిల్లా వ్యాప్తంగా 9 నెలల వయస్సు నుంచి 15 సంవత్సరాల్లోపు వారికి మీజిల్స్ రుబెల్లా టీకా మందు వేస్తారు. గురువారం ఉదయం జిల్లా కేంద్రంలోని పులాంగ్ ప్రభుత్వ పాఠశాలలో జిల్లా కలెక్టర్ యోగితారాణా టీకా వేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ప్రస్తుతం జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ లెక్కల ప్రకారం 16,25,323 మంది జనాభా ఉండగా వీరిలో 9 నెలల వయస్సు నుంచి 15 సంవత్సరాల వయస్సు లోపు 4,16,615 మంది ఉన్నట్లు గుర్తించారు. వీరందరికి టీకాలు వేసేందుకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 412 మంది ఏఎన్ఎంలకు బాధ్యతలు అప్పగించారు. ఎప్పటికప్పుడు టీకా మందు కార్యక్రమాన్ని పరిశీలించడంతో పాటు ఏదైనా అత్యవసర పరిస్థితిలో హాజరయ్యేందుకు, పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు 32 ర్యాపిడ్ బృందాలను ఏర్పాటు చేశారు. ప్రధానంగా ఈ కార్యక్రమం మొత్తం ఐదు వారాల పాటు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేసారు. మొదటి రెండు వారాల పాటు జిల్లాలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు టీకా మందు వేసేందుకు ఏర్పట్లు చేశారు. ప్రస్తుతం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు 1232, ప్రైవేట్ పాఠశాలలు 512 మొత్తం 1744 ఉన్నట్లు గుర్తించారు. ఈ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు 70 శాతం మేర టీకా మందు వేసే అవకాశం ఉందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకట్ తెలిపారు. ఇక మిగిలిన వారికి మరో రెండు వారాల పాటు జిల్లాలో ఉన్న 1500 అంగన్‌వాడీ కేంద్రాల్లో వేస్తామన్నారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో మిగిలిపోయిన వారికి మరో వారం రోజులు టీకా మందు వేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఉన్న 27 మండలాలు, మూడు రెవెన్యూ డివిజన్లు, ఒక నగర పాలక సంస్థ, రెండ మున్సిపాలిటీలు, 393 గ్రామ పంచాయతీలు, 449 గ్రామాల్లో ఎక్కడా ఒక్కరు కూడా తప్పిపోకుండా టీకా వేసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. 41 పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, యూఎఫ్‌డబ్ల్యూసీలు ఉన్నాయి. 270 సబ్ సెంటర్లలో ఉన్న సిబ్బంది సహకారంతో కార్యక్రమాన్ని అమలుచేస్తున్నారు. ప్రతి ఒక్కరు తమ పిల్లలకు మీజిల్ రుబెల్లా టీకాను వేయించాలని, అపోహలు నమ్మవద్దని, ప్రమాదకరమైన వ్యాధి నుంచి పిల్లలను కాపాడుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకట్ కోరారు. జ్వరం వచ్చిన పిల్లలకు మాత్రం ఈ టీకా వేయవద్దని, జ్వరం తగ్గాక వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు.

బోధన్

నేడు సాయి ఆలయంలో పూజలు

నెమ్లి (నస్రుల్లాబాద్), న్యూస్‌టుడే: నస్రుల్లాబాద్ మండలం నెమ్లి గ్రామ శివారులోని సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం పల్లకీ సేవ కార్యక్రమాలుంటాయని పేర్కొన్నారు.

నేత్రదానం

అంకోల్ క్యాంపు (నస్రుల్లాబాద్), న్యూస్‌టుడే: నస్రుల్లాబాద్ మండలం అంకోల్ క్యాంపునకు చెందిన సుంకరి రత్న కుమారి(60) బుధవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. దీంతో ఆమె కుమారుడు సుంకరి విక్రమ్ తల్లి కళ్లను లయన్స్ క్లబ్ వారికి అందజేశారు. ఈ సందర్భంగా విక్రమ్ మాట్లాడుతూ.. గుండెపోటుతో తల్లిని కోల్పోయిన బాధ ఉన్నప్పటికీ, ఆమె కళ్లు మరొకరికి చూపు ఇవ్వనున్నాయని పేర్కొన్నారు. ఆ విధంగా మా అమ్మ బతికే ఉంటుదన్నారు.

బాధ్యతలు చేపట్టిన ఎస్సై

రెంజల్, న్యూస్‌టుడే: రెంజల్ ఠాణా అట్యాచ్ ఎస్సైగా ప్రభాకర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. రెంజల్ ఠాణా ఎస్సైగా రెండేళ్లు పనిచేసిన రవికుమార్ పలు ఆరోపణలతో గత నెల 13న సస్పెండ్‌కు గురైన విషయం విదితమే. అప్పటి నుంచి ఈ పోస్టు ఖాళీగా ఉండగా.. ఆదివారం నీలా గ్రామంలో రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకొని ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో శాంతి, భద్రతల దృష్ట్యా బోధన్ గ్రామీణ ఎస్సై ప్రభాకర్‌ను రెంజల్ ఠాణాకు అట్యాచ్ ఎస్సైగా నియమిస్తూ కమిషనర్ కార్తికేయ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. పండగలు సమీపిస్తున్నందున శాంతి, భద్రతలకు విఘాతం కలుగకుండా పటిష్ఠ చర్యలు చేపడతామని ఎస్సై తెలిపారు. గ్రామాల్లో సమస్యలుంటే తమ దృష్టికి తేవాలని ప్రజలను కోరారు.

వర్షాల కోసం సప్తభజ

దూపల్లి(రెంజల్), న్యూస్‌టుడే: మండలంలోని దూపల్లి గ్రామంలోని హనుమాన్ మందిరంలో వర్షాల కోసం రైతులు సప్తభజ కార్యక్రమం చేపట్టారు. వారంరోజులుగా నిర్వహిస్తున్న సప్తభజలో బుధవారం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ వారం రోజులపాటు నిర్విరామంగా భజనలు చేయడమే సప్తభజగా రైతులు తెలిపారు. చివరిరోజున భజన ముగించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు భూమారెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు దేవయ్య, గంగారెడ్డి, సుదర్శన్‌యాదవ్, శంకర్‌యాదవ్, పోశెట్టి, భూమన్న, సాయిలు, గంగాధర్ తదితరులు ఉన్నారు.



అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న గ్రామస్థులు

19 రోజులు.. లక్ష్యం 1,04,598

బోధన్ పట్టణం, న్యూస్‌టుడే: బోధన్ డివిజన్‌లో తట్టు, రుబెల్లా టీకా కార్యక్రమానికి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే ఆరోగ్య కేంద్రాలకు చేరిన టీకాలను నిల్వ చేశారు. టీకా ఇవ్వడానికి బృందాలను ఏర్పాటు చేసి వారికి అవసరమైన ఔషధాన్ని పంపిణీ చేస్తున్నారు. గురువారం నుంచి మొదలయ్యే కార్యక్రమం సెప్టెంబర్ 23 వరకు వంద శాతం టీకాలు వేయాలన్నది ప్రణాళిక. ఇప్పటికే ఎవరు ఏయే పనులు చేయాలి? ఏ రోజు ఎక్కడ టీకా వేస్తారన్న షెడ్యూలు ఖరారు చేసి బాధ్యతలు కేటాయించారు. అలా బోధన్ డివిజన్‌కు సంబంధించిన ఉప వైద్యాధికారి విద్య ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఏరియా ఆస్పత్రిలో టీకాల కార్యక్రమాన్ని గురువారం లాంఛనంగా ప్రారంభించడానికి సైతం ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రారంభోత్సవంలో సబ్‌కలెక్టర్ సిక్తా పట్నాయక్ హాజరయ్యే ఆస్కారముందని తెలుస్తోంది.

19 రోజులు...

9 నెలల నుంచి 15 ఏళ్ల పిల్లలకు ఈ టీకా వేస్తారు. ఈ వయస్సు పిల్లలుండే అంగన్‌వాడీ, పాఠశాలలను మొదట లక్ష్యంగా చేసుకున్నారు. అక్కడే కేంద్రం ఏర్పాటు చేసి పిల్లలకు టీకాలు ఇస్తారు. ఏఎన్ఎం, ఆశా కార్యకర్త, అంగన్‌వాడీ టీచర్ బృందంగా టీకా ఇస్తారు. ఒక బృందం ఒక రోజులో 200 మందికి టీకా ఇవ్వాల్సి ఉంటుంది. ఆ విధంగానే ప్రణాళిక చేశారు. ఆగస్టు 17-సెప్టెంబర్ 23 మధ్య పండగలు, సెలవులు, బుధ, శనివారాలను తీసేయగా 19 రోజులు కేటాయించారు. ఈ రోజుల్లో బోధన్ డివిజన్‌లో 1,04,598 మంది పిల్లలకు టీకా వేయాల్సి ఉంటుంది. మొత్తం 915 కేంద్రాల్లో 120 బృందాలు టీకా వేయడానికి విధులు నిర్వర్తించనున్నారు. నిర్దేశించిన గడువులో అనుకున్నట్లుగా ప్రతిఒక్కరికి ఇస్తే సెప్టెంబర్ 18 నాటికే కార్యక్రమం ముగుస్తుంది. అయితే స్థానికంగా అందుబాటులో లేకపోవడం, మొండి కేసులను ఒప్పించి వేయడానికి మిగితా సమయాన్ని కేటాయించనున్నారు. గడువులోగా మాత్రం వంద శాతం పూర్తి చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఉప వైద్యాధికారి తెలిపారు.



వ్యాక్సిన్‌ను పరిశీలిస్తున్న ఉప వైద్యాధికారి



పిల్లలకు ఇచ్చే టీకా ఇదే



అత్యవసర కిట్టు

శాస్త్రీయ విజ్ఞానం ప్రజలకు చేరాలి

ఎడపల్లి, న్యూస్‌టుడే: ఉపగ్రహ శాస్త్రీయ పరిజ్ఞానం ప్రజలకు చేరాలని ఇస్రో శాస్త్రవేత్త కిషోర్ అన్నారు. బుధవారం ఎడపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విక్రమ్ సారాబాయ్ జయంతి వారోత్సవాల్లో భాగంగా అంతరిక్ష సాంకేతికపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. ఉపగ్రహంతో రైతులకు పంటల వివరాలు, వర్షపాతం నమోదు, తుపాను హెచ్చరికలు తెలియజేయవచ్చన్నారు. ప్రపంచంలో భారతదేశం ఉపగ్రహ వినియోగంలో ఐదో స్థానంలో ఉందని తెలిపారు. గత రెండేళ్ల కాలంలో అంతర్జాల వినియోగం చాలా పెరిగిందన్నారు. అనంతరం ఆధునిక సాంకేతిక విశేషాలను ప్రొజెక్టర్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సాయిలు, దాసరి విజయానందరావు, సూర్యనారాయణ, సతీష్‌గౌడ్, పండరినాథ్‌రావు తదితరులు ఉన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త కిషోర్



ఏపీఎం సరళకు సమ్మెపత్రం ఇస్తున్న సిబ్బంది

సమ్మెపత్రం అందజేత

రెంజల్, న్యూస్‌టుడే: తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేపట్టినట్లు ఐకేపీ కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్, గణాంక సిబ్బంది తదితరులు బుధవారం ఏపీఎం సరళ, మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి సమ్మెపత్రం అందజేశారు. తమ డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె చేపడతామని పేర్కొన్నారు. విధులు బహిష్కరించి సమ్మెకు దిగారు. కార్యక్రమంలో తస్లిమా, అనురాధ, సుజాత తదితరులు ఉన్నారు.

నవీపేట సమాచారం

నవీపేట గ్రామీణం, న్యూస్‌టుడే:

మిట్టాపూర్(నవీపేట గ్రామీణం): మండలంలోని మిట్టాపూర్‌తో పాటు నందిగామ, కమలాపూర్, మహంతం, నవీపేటలో రెవెన్యూ దస్త్రాల సర్వే కొనసాగుతోందని తహసీల్దారు అనిల్‌కుమార్ బుధవారం చెప్పారు.

మద్దెపల్లి(నవీపేట గ్రామీణం): నవీపేట ఐకేపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సఖీ, షీ కమిటీ సమావేశంలో మద్దెపల్లి నుంచి వచ్చిన ఓ కుటుంబ సమస్య ఫిర్యాదును విచారించిన కమిటీ సభ్యులు బుధవారం బాధితులకు కౌన్సెలింగ్ నిర్వహించి పరిష్కరించినట్లు ఏపీఎం భూమేశ్‌గౌడ్ తెలిపారు.

బినోల(నవీపేట గ్రామీణం): బినోల శివారులోని గోదావరి నదికి వెళ్లే పుష్కరఘాట్ రహదారి గుంతలమయం కావడంతో భక్తులు తీవ్ర అవస్థలు పడాల్సి వస్తోందని గ్రామస్థులు పేర్కొంటున్నారు.

నవీపేట గ్రామీణం: మండలంలో 11.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు మండల నీటిపారుదలశాఖ ఏఈ శ్రీనివాస్ బుధవారం చెప్పారు.

ఎల్‌కేఫారం(నవీపేట గ్రామీణం): ఎల్‌కేఫారంలోని పలు కాలనీల్లోని మట్టి రోడ్లు చిరుజల్లులకే చిత్తడిగా మారడంతో కాలనీలవాసులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. సీసీ రహదారులు నిర్మించాలని డిమాండు చేస్తున్నారు.

పోతంగల్(నవీపేట గ్రామీణం): పోతంగల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో దట్టంగా పెరిగిన పొదలు, పిచ్చిమొక్కలను తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఆటోలకు అనుమతివ్వడం లేదని ఫిర్యాదు

మద్దెపల్లి(నవీపేట గ్రామీణం), న్యూస్‌టుడే: నవీపేట, ఫకీరాబాద్‌లోని కూడళ్ల వద్ద మద్దెపల్లికి చెందిన ఆటోలకు పలువురు ఆటో డ్రైవర్లు అడ్డా ఇవ్వడం లేదని ఆరోపిస్తూ మద్దెపల్లి వాసులు బుధవారం స్థానిక ఠాణాకు తరలివచ్చి ఎస్సై రవీంద్రనాయక్‌కు ఫిర్యాదు చేశారు. తమ గ్రామానికి చెందిన ఏడు ఆటోల డ్రైవర్లకు అడ్డాలో అనుమతివ్వక పోవడంపై గ్రామస్థులు మండిపడ్డారు. సదరు వ్యక్తులపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు మురళీనాయక్, స్వామి, భూమయ్య, కిషన్, సాయన్న డిమాండు చేశారు. చర్యలు తీసుకుంటామని ఎస్సై పేర్కొన్నారు.



నవీపేట ఠాణాకు తరలివచ్చిన మద్దెపల్లి వాసులు



తపాలా కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఉద్యోగులు

సమ్మెలో గ్రామీణ తపాలా ఉద్యోగులు

బోధన్ పట్టణం, న్యూస్‌టుడే: దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని అఖిల భారత గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం ఇచ్చిన నిరవధిక సమ్మెలో బోధన్ ఉద్యోగులు పాల్గొన్నారు. సమ్మె మొదటి రోజైన బుధవారం విధులు బహిష్కరించి కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ నిజామాబాద్ డివిజన్ ఉపాధ్యక్షుడు రహమత్ హుస్సేన్ మాట్లాడారు. వేతన సవరణ సంఘం సిఫారసులు అమలు చేయడం, 8 గంటల పని కల్పించి ప్రభుత్వ ఉద్యోగులుగా హోదా కల్పించడం, పింఛను సౌకర్యం కల్పించాలని డిమాండు చేశారు. ఈ డిమాండ్ల పరిష్కారం కోసం గతంలో విజ్ఞప్తి చేస్తున్నా పట్టించుకోకపోవడంతోనే సమ్మెకు దిగాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ధర్నాలో మహిళా విభాగం అధ్యక్షురాలు ప్రసన్నకుమారి, అక్తరుద్దీన్, యాదగిరి, సాదిఖ్‌పాషా, శంకర్, షబ్బీర్, మోసిన్, సాయిలు, లతీఫ్ పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల ధర్నా

బోధన్ పట్టణం, న్యూస్‌టుడే: సమస్యలు పరిష్కరించాలని డిమాండు చేస్తూ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో ఎదుట కార్మికులు బుధవారం ధర్నా నిర్వహించారు. వేతన సవరణ వెంటనే చేపట్టడం, పెంచిన కిలోమీటర్లు తగ్గించడం, పనిభారం తగ్గింపు, 9 గంటల లోపు మహిళా కండక్టర్లు విధులు ముగించుకునేలా విధులు వేయాలని, ఓడీలను రద్దు చేయాలనే ప్రధాన డిమాండ్లతో ధర్నా చేపట్టారు. ఇప్పటికే పలుమార్లు విజ్ఞప్తులు చేస్తున్నా పట్టించుకోలేదని వాపోయారు. నిరసన కార్యక్రమంలో యూనియన్ డిపో కార్యదర్శి ఆర్.వి.సతీష్, డివిజన్ కార్యదర్శి యాదు, రాజు, జీఎన్ గౌడ్, మధు, పీఎన్ రావు, పీఎస్ రెడ్డి, సర్వర్, వై.ఎన్.కుమార్ పాల్గొన్నారు.



ధర్నాలో పాల్గొన్న కార్మికులు

బోధన్

అన్ని కులమతాలకు సమాన ప్రాధాన్యం

బోధన్, న్యూస్‌టుడే: లౌకిక రాజ్యంలో అన్ని కులమతాలకు సమాన ప్రాధాన్యం ఉందని పురసంఘం అధ్యక్షుడు ఎల్లయ్య అన్నారు. బుధవారం పట్టణ ఠాణాలో ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. శాంతిభద్రతలు ఉన్న చోటే అభివృద్ధి జరుగుతుందన్నారు. ఒకరి సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించడంలో వ్యక్తి ఔన్నత్యం విస్తరిస్తుందన్నారు. పరమత సహనం రాజ్యాంగ రచనలోనే ఉందన్నారు. పండగల సీజన్ ప్రారంభమైన తరుణంలో ప్రతిఒక్కరూ సోదరభావంతో మెలగాలన్నారు. అసాంఘిక శక్తుల ఉచ్చులోకి జారొద్దన్నారు. పట్టణ సీఐ సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సహకారంతో మెరుగైన ఫలితాలు సాధించగలమన్నారు. గణేష్ విగ్రహాలను ప్రతిష్ఠించే ప్రతిఒక్కరూ తమకు తెలపాలన్నారు. నిబంధనల ప్రకారం విద్యుత్తు కనెక్షన్‌లు తీసుకోవాలన్నారు. ప్రశాంతంగా భక్తిశ్రద్ధలతో గణేష్ వేడుక నిర్వహించాలన్నారు. సంఘ విద్రోహుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. అనుమానితులు కనిపిస్తే తమకు సమాచారం అందించాలన్నారు. పురసంఘం ఉపాధ్యక్షుడు హబీబ్, ఎస్సై గోవింద్, శివాలయం, హనుమాన్ మందిరం మాజీ అధ్యక్షులు బీర్కూరు శంకర్, హరికాంతాచారి, వినోద్‌పట్వారీ, ప్రదీప్‌గుప్తా, రషీద్, నజీం తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న పురసంఘం అధ్యక్షుడు ఎల్లయ్య, పక్కన పోలీసు అధికారులు

ఆర్థిక స్వావలంబన కోసమే రుణాలు

బోధన్, న్యూస్‌టుడే: పొదుపు సంఘంలో సభ్యులుగా ఉన్న మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు రుణాలు అందిస్తున్నామని జిల్లా గ్రామీణ బ్యాంకు ప్రాంతీయ అధికారి లక్ష్మణ్ అన్నారు. బుధవారం బోధన్‌లోని స్త్రీనిధి సభ్యులతో ఆయన సమావేశమై ప్రసంగించారు. రుణాలను వ్యక్తిగత అవసరాలకు కాకుండా ఆదాయ మార్గాలకు వెచ్చిస్తే లాభాలు వస్తాయన్నారు. బకాయిలు ఉన్నా కొత్త రుణాలు ఇవ్వాలని ఉన్నత స్థాయి నుంచి వచ్చిన ఆదేశాలను పాటిస్తున్నామన్నారు. ఉదాహరణకు రూ.5 లక్షల రుణం ఇది వరకే తీసుకొని అందులో రూ.2 లక్షలు చెల్లించి ఉంటే ఆ డబ్బును మళ్లీ రుణంగా అందిస్తామన్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా పేదరిక నిర్మూలన సంస్థ అధికారిణి నీలిమ, బ్యాంకు లింకేజీ అధికారి ప్రసాద్, ఏపీఎంలు వెంకటేశ్, గంగారాం, సీవోలు, వీవోఏలు, 56 సంఘాల మహిళలు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన పొదుపు మహిళలు

పెంకుటిల్లు దగ్ధం

నాచుపల్లి (నస్రుల్లాబాద్), న్యూస్‌టుడే: నస్రుల్లాబాద్ మండలం నాచుపల్లి గ్రామానికి చెందిన బాలయ్య పెంకుటిల్లుకు బుధవారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు నిప్పటుకుని కాలిపోయింది. ఆ సమయంలో ఇంట్లో ఎవ్వరూ లేక పోవడంతో ప్రాణనష్టం తప్పింది. ఇంట్లో ఉన్న వస్తువులు, దుస్తులు, నగదు, బంగారం, వంట సామగ్రి పూర్తిగా అగ్నికి ఆహుతైంది. సుమారు రూ. 1. 50లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితుడు పేర్కొన్నారు.

అయ్యప్ప ఆలయంలో మెట్లపూజ

బాన్సువాడ, న్యూస్‌టుడే: బాన్సువాడ అయ్యప్ప ఆలయంలో బుధవారం మెట్లపూజ నిర్వహించారు. అయ్యప్ప విగ్రహానికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. పేదలకు అన్నదానం చేశారు. భజనలతో భక్తి పాటలు ఆలపించారు.

ఒక వైపు తళతళ.. మరో వైపు వెలవెల

నవీపేట బస్టాండు తీరిది

నవీపేట గ్రామీణం, న్యూస్‌టుడే: నవీపేట బస్టాండులో ఒక వైపు సీసీ రహదరి చేయడంతో తళతళలాడుతుండగా మరో వైపు గుంతల రహదారి ప్రాంగణం ఉండటంతో ప్రయాణికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. బస్టాండు ఆవరణ పూర్తిగా సీసీ చేయాల్సి ఉండగా సగం పనులు రూ.16 లక్షల వ్యయంతో చేసి మమ అనిపించడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. అడుగడుగునా గుంతలున్నా వాటిని పూడ్చి వేసేందుకు ఇప్పటి వరకు చర్యలు చేపట్టకపోవడం గమనార్హం. గుంతల నుంచి బస్సును తీసుకెళ్లడానికి తీవ్ర అవస్థలు పడాల్సి వస్తోందని పలువురు డ్రైవర్లు వాపోయారు. ప్రాంగణంలోకి అడుగు పెట్టాలంటే బురదలో నుంచే వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న ప్రాంతంలో సీసీ చేయకపోవడం శోచనీయం. బస్టాండు నుంచి 20 గ్రామాలకు రోజూ వందకు పైగా బస్సు సర్వీసులు నడిపిస్తారు.



నవీపేట బస్టాండులో ఒక వైపు సీసీతో కళకళ



బస్టాండు ఎదుట బురద



మరో వైపు గుంతలమయం



నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న సర్పంచి సవిత

మురుగుకాల్వల నిర్మాణ పనుల ప్రారంభం

రెంజల్, న్యూస్‌టుడే: రెంజల్‌లోని రెండో వార్డులో మురుగుకాల్వల నిర్మాణ పనులను సర్పంచి చందూర్ సవిత బుధవారం ప్రారంభించారు. 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.2 లక్షల వ్యయంతో ఈ పనులు చేపట్టినట్లు సర్పంచి తెలిపారు. కార్యక్రమంలో షబ్బీర్, నారాయణ, నర్సయ్య, నర్సింలు, సంజీవ్, సాయిలు తదితరులు ఉన్నారు.



రాస్తారోకో చేస్తున్న విద్యార్థి నాయకులు

ఆర్టీసీ బస్సుల కోసం రాస్తారోకో

సాలూర(బోధన్), న్యూస్‌టుడే: మండలంలోని గ్రామాల విద్యార్థులు కళాశాలలకు వెళ్లడానికి అనువైన సమయంలో ఆర్టీసీ బస్సులు నడపాలని కోరుతూ బుధవారం భారతీయ విద్యార్థి సేన(బీవీఎస్) నాయకులు సాలూరలో రాస్తారోకో చేశారు. బోధన్ పాఠశాలలు, కళాశాలల్లో విద్యనభ్యసించే వారు రోజూ పడుతున్న ఇబ్బందిని ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. తగ్గెల్లి గ్రామ విద్యార్థుల పరిస్థితి మరీ ఘోరంగా ఉందన్నారు. కిలోమీటర్ల దూరం నడవలేక విద్యాలయాలకు నిర్ణీత సమయానికి చేరుకోలేక చదువులో వెనుకబడుతున్నామన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరారు. సంఘం అధ్యక్షుడు లోకేష్, రమేష్, శివ, రమేష్, భజరంగ్, వెంకటేశ్, విఠల్ తదితరులు ఉన్నారు

నర్సరీలో మొక్కలు.. కాగితాల్లో లెక్కలు



కల్యాపూర్ అటవీశాఖ నర్సరీలో మిగిలి ఉన్న మొక్కలు

రెంజల్, న్యూస్‌టుడే: లక్ష్యం కొండంత.. ఆచరణ గోరంత అన్నచందాన తయారైంది రెంజల్ మండలంలోని హరితహారం పథకం అమలు తీరు. మండలంలో ఏడు డ్వామా, ఐదు అటవీశాఖ నర్సరీలు ఉండగా ఒక్కో నర్సరీలో లక్ష చొప్పున మొక్కలు పెంచారు. వర్షాకాలం సగం పూర్తయినా నేటికీ మొక్కలు నాటే కార్యక్రమం పూర్తి కాకపోగా కల్యాపూర్, బోర్గాం, సాటాపూర్, రెంజల్ తదితర నర్సరీల్లో వేలాది మొక్కలు మిగిలిపోయాయి. ఉపాధిహామీ అధికారులు 6 లక్షలకు పైగా మొక్కలు నాటినట్లు కాగితాల్లో లెక్కలు చూపుతుండగా నర్సరీల్లో మాత్రం ఎక్కడివక్కడే దర్శనమిస్తున్నాయి. వర్షాలు కురుస్తున్నా మిగిలిన మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టకపోవడం విమర్శలకు తావిస్తోంది.

టీకా వేయించుకోవడం తప్పనిసరి

బోధన్ పట్టణం, న్యూస్‌టుడే: బోధన్ డివిజన్‌లో అర్హులైన పిల్లలందరికి తట్టు, రుబెల్లా టీకా వేయడం తప్పనిసరని సబ్‌కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. బోధన్‌లో బుధవారం టీకా కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఏరియా ఆస్పత్రి నుంచి మొదలైన ర్యాలీ పాత బస్టాండు, అంబేడ్కర్ చౌరస్తా, రైల్వేగేట్ మీదుగా రాకాసిపేట్‌లో కొనసాగింది. ర్యాలీలో పాల్గొన్న సబ్‌కలెక్టర్ మాట్లాడారు. టీకాపై అపోహలుంటే దూరం చేసుకుని కార్యక్రమానికి సహకరించాలని కోరారు. సిబ్బంది, ప్రజాప్రతినిధులు సమన్వయంతో టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ర్యాలీలో ఉపవైద్యాధికారి విద్య, తహసీల్దార్ గంగాధర్, సీడీపీవో లలితకుమారి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ హబీబ్‌ఖాన్, లయన్స్‌క్లబ్ ఏకచక్ర ప్రతినిధి థామస్, యూపీహెచ్‌సీ వైద్యాధికారులు అంజలీజామ్‌కర్, ఆయేషా సిద్ధిఖీ, ఆయేషా, వైద్యులు శ్రీకాంత్ దేశాయ్, జామ్‌కర్, గణేష్ కులకర్ణి, నాగనాథ్ తదితరులు పాల్గొన్నారు.



జానకంపేటలో టీకాపై విద్యార్థులతో ర్యాలీ



రెంజల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న బాలబాలికలు

జానకంపేట(ఎడపల్లి), న్యూస్‌టుడే: రుబెల్లా టీకాపై బుధవారం మండలంలోని జానకంపేట గ్రామంలో విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ కొనసాగింది. సర్పంచి దశరథ్, ఏఎన్ఎంలు విజయలక్ష్మి, సరిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న సబ్‌కలెక్టర్, వైద్య, ఐసీడీఎస్ బృందం

రెంజల్: తట్టు, రుబెల్లా వ్యాధులను తరిమికొట్టాలని కోరుతూ రెంజల్‌లో బుధవారం ఉన్నత పాఠశాల బాలబాలికలు ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 17 నుంచి సెప్టెంబర్ 23 వరకు 9- 15 ఏళ్లలోపు పిల్లలకు తల్లిదండ్రులు తమ పిల్లలకు ఈ టీకాలు వేయించాలని కోరుతూ ర్యాలీ చేపట్టారు. గ్రామంలోని ప్రధాన వీదుల్లో తల్లిదండ్రులను చైతన్యపరిచారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఆనంద్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్ రాజ్యలక్ష్మి, సురేఖ, సుజాత, స్రవంతి, రేవతి, ఏఎన్ఎంలు తదితరులు ఉన్నారు.



అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ యోగితా రాణా

మీజిల్స్ రుబెల్లా టీకాలు వేయించాలి: కలెక్టర్

నిజామాబాద్ వైద్యవిభాగం, న్యూస్‌టుడే: మీజిల్స్ రుబెల్లా టీకా మందు వేయించేందుకు తల్లిదండ్రులు ఆరోగ్యశాఖ సిబ్బందికి సహకరించాలని జిల్లా కలెక్టర్ యోగితారాణా కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలో వైద్య ఆరోగ్య శాఖ, రెడ్‌క్రాస్, ఐఎంఏ, ఐఏపీ, రోటరీ, లయన్స్ క్లబ్, ఐసీడీఎస్ ఆధ్వరంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. కలెక్టర్ మైదానంలో జిల్లా కలెక్టర్ యోగితారాణా జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ నగరంలోని రైల్వే స్టేషన్‌రోడ్డు, బస్టాండ్, జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి, గాంధీచౌక్ మీదుగా తిరిగి కలెక్టరేట్ మైదానానికి చేరుకుంది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సు ఉన్న ప్రతి ఒక్కరికి ఈ టీకా మందు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకట్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్, పాల్గొన్నారు.

19న కేంద్ర కార్మిక శాఖ ఆధ్వర్యంలో జాబ్ మేళా



సమావేశంలో మాట్లాడుతున్న యెండల లక్ష్మీనారాయణ

ఇందూరు సిటీ, న్యూస్‌టుడే: ఈ నెల 19న కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు భాజపా జిల్లా అధ్యక్షుడు పల్లె గంగారెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యుడు యెండల లక్ష్మీ నారాయణ తెలిపారు. బుధవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ దీనిని నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే తార్నాకలో జాబ్‌మేళాను నిర్వహించగా 23 వేల మంది నిరుద్యోగులు పాల్గొన్నారన్నారు. వీరిలో 5 వేల మందికి ఉద్యోగవకాశాలు లభించాయని తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగులను దృష్టిలో ఉంచుకొని ఈనెల 19న జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ 60 కంపెనీల ప్రతినిధులు ఈ మేళాలో పాల్గొంటారన్నారు. 10వ తరగతి నుంచి పీజీ వరకు చదివిన వారందరు ఈ మేళాలో పాల్గొనవచ్చున్నారు. పది, ఇంటర్, డిగ్రీ, పీజీలు చదివిన వారికి ఆయా విభాగాల్లో ఉద్యోగాలు కల్పిస్తారని చెప్పారు. నిజామాబాద్‌తో పాటు కామారెడ్డి, నిర్మల్, జగిత్యాల జిల్లాలకు చెందిన నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బస్టాండు సమీపంలో గల హరిచరణ్ మార్వాడి హిందీ విద్యాలయంలో నిర్వహించే ఈ మేళాను కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ ప్రారంభిస్తారని తెలిపారు.

విమోచనదినాన్ని అధికారికంగా నిర్వహించాలి

రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబరు 17 విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని ఈ సందర్భంగా డిమాండు చేశారు. విమోచన దినంపై ప్రభుత్వం నోరు మెదపకపోవటం సరికాదని తెలిపారు. ఈ విషయమై 18న కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ, రాజేశ్వర్, చందు, న్యాలం రాజు, బుస్సాపూర్ శంకర్, శ్రీనివాస్, మచల్ శ్రీనివాస్, రోషన్ లాల్ బోరా, అమ్దాపూర్ రాజు, శివ, శివప్రసాద్, పటేల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఒమన్ నుంచి ఒట్టి చేతులతో..

ఇందూరు, న్యూస్‌టుడే: గల్ఫ్ సంక్షోభం ఇంకా ప్రవాసులను వెంటాడుతూనే ఉంది. తాజాగా ఒమన్ దేశంలోని పెట్రోన్ గల్ఫ్ అనే కంపెనీ మూతపడడంతో 900 మంది భారతీయ కార్మికులు రోడ్డున పడ్డారు. అందులో 170 మంది తెలుగువారున్నారు. ఒక్కొక్కరు నాలుగేళ్ల నుంచి పదేళ్లుగా అందులోనే పనిచేస్తూ వస్తున్నారు. వీరందరికి గత నాలుగు నెలలుగా జీతాలు చెల్లించకుండా, అలవెన్సులు ఇవ్వకుండా, కనీసం తిండిపెట్టకుండా ఇబ్బందులకు గురిచేయడంతో బాధితులంతా అక్కడి లేబర్ కోర్టును ఆశ్రయించారు. జీతం బకాయి, గ్రాట్యూటీ కలిపి ఒక్కొక్కరికి రూ.లక్ష నుంచి రూ. 4 లక్షల వరకు కంపెనీ చెల్లించవలసి ఉంది. దీని బాధ్యతను అక్కడి ఇండియన్ ఎంబసీ పేరిట పవర్ ఆఫ్ అటార్నీ తీసుకుంది. మొదటివిడతగా 50 మంది భారతీయులను ఎంబసీ ప్రత్యేక చొరవ తీసుకొని ఉచిత విమాన టిక్కెట్లు సమకూర్చి బుధవారం స్వస్థలాలకు పంపించింది. అందులో జిల్లాకు చెందిన నవీపేట గ్రామవాసి వోటార్కర్ భూమేశ్ ఉన్నారు. అతనితో పాటు మరో ముగ్గురు తెలుగువారు శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకోగానే ఇండియన్ సోషల్ క్లబ్ సభ్యులు ఒక్కొక్కరికి రూ. వెయి చొప్పున చేతి ఖర్చులకు ఇచ్చి సాయం చేశారని నవీపేటకు చెందిన బాధితుడు భూమేశ్ 'న్యూస్‌టుడే'కు వివరించారు. ఇండియన్ ఎంబసీ తీసుకున్న చొరవ ఎంతో ప్రసంశనీయమన్నారు. వట్టి చేతులతో తిరిగి వస్తున్న గల్ఫ్ బాధిత కుటుంబాలకు పునారావసం కల్పించాలని, సంక్షేమపథకాల్లో ప్రాధాన్యత ఇచ్చి తెలుగు రాష్ట్రాలు అదుకోవాలని తెలంగాణ గల్ఫ్ వర్కర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి ఓ ప్రకటనలో కోరారు.



శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న బాధితులు



భూమేశ్, బాధితుడు

పక్కాగా ఎంఆర్ టీకా కార్యక్రమం

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి మధుశ్రీ

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో గురువారం నుంచి మీజిల్స్ రుబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పక్కాగా చేపడుతున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి మధుశ్రీ అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలో స్థానిక కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమ వివరాలను వెల్లడించారు. జిల్లాలో 2,36,892 మందికి టీకా వేయనున్నామన్నారు. 9 నెలల నుంచి 15ఏళ్ల లోపు వయసు కల వారు టీకా వేయించుకోవాలన్నారు. 1187 పాఠశాలల్లో, 632 అంగన్‌వాడీకేంద్రాల పరిధిలో కార్యక్రమం జరగనుందన్నారు. జిల్లాలో 269 ఏఎన్ఎంలు, 792 ఆశా సిబ్బంది, 64 పర్యవేక్షకులు, 24 మంది వైద్యాధికారులు కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. దేవునిపల్లి పాఠశాలలో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ చేతుల మీదుగా ఉదయం 10గంటలకు చిన్నారులకు టీకా వేసే కార్యక్రమం ప్రారంభిస్తున్నామన్నారు. బోర్లంలో మంత్రి పోచారం, జిల్లా పాలనాధికారి సత్యనారాయణ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. సమావేశంలో జిల్లా కార్యక్రమ అధికారి చంద్రశేఖర్, వైద్యశాఖ అధికారులు శ్రీనివాస్, సంజీవరెడ్డి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి మధుశ్రీ

18న అపోలో సంస్థ మౌఖిక పరీక్షలు

దోమకొండ, న్యూస్‌టుడే: దోమకొండలోని గడీ కోట, గ్రామాభివృద్ధి కమిటీ ట్రస్టు వారి ఆధ్వర్యంలో అపోలో సంస్థ వారి తరపున ఈ నెల 18న నిరుద్యోగ విద్యార్థినులు, యువతులకు ఉపాధి కోర్సు ఎంపిక కోసం మౌఖిక పరీక్షలు నిర్వహించనున్నట్లు ట్రస్టు సీనియర్ మేనేజర్ బాబ్జీ తెలిపారు. ఎంపికైన వారికి అపోలో సంస్థ తరపున ల్యాబ్ టెక్నీషియన్, నర్సింగ్, ఫార్మా అసిస్టెంట్ వంటి కోర్సుల కోసం శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాకు చెందిన ఆసక్తి గల అభ్యర్థినులు మౌఖిక పరీక్షలకు హాజరు కావాలని ఆయన కోరారు.

కానిస్టేబుళ్లు, హెడ్‌కానిస్టేబుళ్ల బదిలీలు

కామారెడ్డి, న్యూస్‌టుడే: జిల్లాలోని ఆయా ఠాణాల్లో పని చేస్తున్న పలువురు కానిస్టేబుళ్లు, కొందరు హెడ్‌కానిస్టేబుళ్లు బదిలీ కానున్నారు. ఆయా పోలీస్‌స్టేషన్లలో పనిచేస్తున్న వారికి ఆయా విభాగాల్లోకి, ఇతర ఠాణాలకు, విభాగాల్లో పనిచేస్తున్న వారిని ఠాణాలకు బదిలీ చేస్తూ 22 మందితో కూడిన జాబితాను అధికారులు సిద్ధం చేశారు. ఉన్నతాధికారుల ఆమోదం లభించగానే బదిలీ ఉత్తర్వులు వెలువడనున్నాయి.

వెళ్తున్నాను

(మొదటిపేజీ తరువాయి) ప్రవేశపెట్టిన ఈ-నామ్‌ను పకడ్బందీగా అమలు చేసినందుకు కేంద్ర ప్రభుత్వం గుర్తించి జాతీయ స్థాయి అవార్డు అందుకొన్నారు. ః డిచ్‌పల్లిలో అనాథ పిల్లల కోసం మానవత సదన్ ఏర్పాటు చేయడం వల్ల ఇటీవల ప్రభుత్వం ఉత్తమ పురస్కారాన్ని ప్రకటించింది.

ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవాలు

గతంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 30 శాతం మాత్రమే ప్రసవాలు జరిగేవి.. ప్రస్తుతం 67 శాతానికి పెరిగింది. ఆర్మూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో అత్యధికంగా ప్రసవాలు నమోదు కావడంతో రాష్ట్రస్థాయిలో అవార్డు వచ్చింది. వీటి వెనక కలెక్టర్ యోగితా రాణా కృషి దాగి ఉంది.

గర్భాశయ ముఖద్వారా కేన్సర్ నివారణకు

మహిళలకు గర్భాశయ ముఖద్వార కేన్సర్ నివారణకు ముందస్తు నివారణ చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా పుట్టిన ప్రతి బిడ్డకు టీకాలు వేయించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్‌లో ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు.

జిల్లా ఆస్పత్రిపై దృష్టి

నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిపై ప్రత్యేక దృష్టి సారించారు. వైద్యుల పనితీరు మెరుగు పర్చేందుకు చర్యలు తీసుకొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రి పక్షాలనకు శ్రీకారం చుట్టగా కొందరు వైద్యులకు మింగుడు పడలేదు. అయినా ఆమె ఎవరిని ఖాతరు చేయకుండా తన పని తాను చేసుకుంటు వెళ్లిపోయారు. దీంతో ఆస్పత్రిలో సేవలు మెరుగుపడ్డాయి.

మొక్కవోని ధైర్యంతో ముందుకు

ఆమెకు జిల్లా ప్రజాప్రతినిధుల సహకారం అంతగా అందలేదనే చెప్పుకోవాలి. అయినప్పటికీ ఆమె తన దైన శైలిలో పరిపాలన అందించారు. పలు సందర్భాల్లో ప్రజాప్రతినిధులు విమర్శించినా ఏమాత్రం భయపడకుండా మొక్కవోని ధైర్యంతో ముందుకు వెళ్లారు. గ్రామ పంచాయతీ, ఉపాధి హామీ సమావేశాలు నిర్వహిస్తే ప్రజలతో కలిసి నేలపై కూర్చొని వారితో మాట్లాడడం వల్ల ప్రజల మన్ననలు పొందారు.

కేసీఆర్ కిట్ల రూపకల్పనలో

ప్రభుత్వ ఆస్పత్రులతో ప్రసవాలు జరిగితే వారికి రాష్ట్ర ప్రభుత్వ కేసీఆర్ కిట్లను అందజేస్తోంది. ఈ కిట్లలో పుట్టిన బిడ్డకు అవసరమైన సామగ్రి కిట్టులో ఉంటాయి.. ఈ నిర్ణయం వెనుక కలెక్టర్ యోగితా రాణా ఆలోచన ఉంది. తమిళనాడు రాష్ట్రంలో అమలవుతున్న వైద్యంపై పరిశీలించేందుకు పలువురు అధికారుల బృందాన్ని రాష్ట్ర ప్రభుత్వం పంపించింది. ఈ బృందంలో యోగితా రాణా కూడా ఉన్నారు. తమిళనాడులో వైద్యం కోసం అమలు అవుతున్న పలు పథకాలను వారు బృందానికి నివేదించారు. వారి ఆలోచన మేరకే ప్రభుత్వం కేసీఆర్ కిట్లను ప్రవేశపెట్టింది.

ఎమ్మెల్యేలతో విభేదాలు

జిల్లాలో ఎమ్మెల్యేలతో ఆమెకు విభేదాలొచ్చాయి. 2015 జూన్ 6న జరిగిన జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలెక్టర్‌పై మాటలతో దాడికి దిగారు. ప్రజాప్రతినిధుల అభివృద్ధి నిధితో జిల్లాలో చేపడుతున్న పనులు నాణ్యతగా ఉన్నాయా? లేవా అనే విషయాన్ని పరిశీలించేందుకు థర్డ్‌పార్టీ విచారణకు ఆమె ఆదేశించారు. ఇది ప్రజాప్రతినిధులకు మింగుడు పడలేదు. దీన్ని పూర్తిగా విభేదించారు. ఈ అంశంపై సమావేశంలో రచ్చరచ్చ చేశారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో జరిగిన విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి, షకీల్‌లు కలెక్టర్ పని తీరును విమర్శించారు. ప్రభుత్వ పనులకు ఇసుక ఇవ్వడం లేదని సమావేశంలో ప్రస్తావించారు. దీంతో అప్పట్లోనే కలెక్టర్ బదిలీపై వెళ్తారని ప్రచారం జరిగింది.

సాగర్‌లోకి కొనసాగుతున్న ఇన్‌ఫ్లో

నిజాంసాగర్, న్యూస్‌టుడే: నాలుగు రోజుల కిందట కురిసిన భారీ వర్షానికి నిజాంసాగర్ ప్రాజెక్టు ఎగువభాగం నుంచి నిజాంసాగర్ ప్రాజెక్టులోకి ప్రారంభమైన ఇన్‌ఫ్లో కొనసాగుతూనే ఉంది. బుధవారం సాయంత్రానికి 617 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో చేరుతున్నట్లు ఏఈ శివ తెలిపారు. మూడు రోజుల నుంచి ఇన్‌ఫ్లో కొనసాగుతుండడంతో ప్రాజెక్టులో స్వల్పంగా నీటి మట్టం పెరుగుతోంది. ప్రస్తుతం ప్రాజెక్టులో 1380.50 అడుగులతో 1.39 టీఎంసీల నీరు నిలువ ఉంది.

● నిజాంసాగర్ ప్రాజెక్టు అనుసంధానంగా నిర్మించిన కల్యాణి ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 409.50 మీటర్లతో నిండి ఉండగా ఎగువభాగం నుంచి ప్రాజెక్టులోకి 200 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. అంతేస్థాయిలో ప్రధాన కాలువ ద్వారా నిజాంసాగర్ ఆయకట్టుకు నీటి విడుదల చేస్తున్నారు. ః సింగీతం ప్రాజెక్టులోకి కూడా ఇన్‌ఫ్లో కొనసాగుతూనే ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 416.50 మీటర్లు. బుధవారం సాయంత్రానికి ప్రాజెక్టులోకి 200 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ప్రవహిస్తోంది. ప్రస్తుతం 414.30 మీటర్లలో నీరు నిలువ ఉంది.

అర్హులందరికీ రెండు పడక గదుల ఇళ్లు

సంగెం, అంకోల్ (నస్రుల్లాబాద్), న్యూస్‌టుడే: అర్హులందరికీ రెండు పడక గదుల ఇళ్లను నిర్మించి, అందిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం నస్రుల్లాబాద్ మండలం సంగెం గ్రామంలో 25 మందికి మంజూరైన రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం సంగెంలో 12, అంకోల్‌లో 27, అంకోల్ క్యాంపులో 27 గొర్రెల యూనిట్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెరాస ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి ఆయా పథకాలను ప్రవేశ పెడుతూ ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో 3.60లక్షల గొర్రెలను పంపిణీ చేసేందుకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించామన్నారు. వీరందరికీ రెండు విడతల్లో గొర్రెల పంపిణీ చేస్తామని పేర్కొన్నారు.

ఉల్లి లొల్లి

(మొదటిపేజీ తరువాయి) మహారాష్ట్రలోని అకోలా, గుజరాత్ రాష్ట్రాల నుంచి నిత్యం వేయి టన్నులు దిగుమతి చేసుకుంటున్నారు.

అవసరాలకు తగ్గ సాగు లేదు.. జిల్లాలో డిచ్‌పల్లి, ధర్పల్లి, సిరికొండ, నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్వాయి, ఆర్మూర్, జక్రాన్‌పల్లి తదితర మండలాల్లో ఏటా సుమారు 2,200 ఎకరాల్లో ఉల్లి సాగు చేస్తున్నారు. గతంలో ప్రభుత్వమే ఉద్యానశాఖ ద్వారా సుమారు 275 మంది రైతులకు రాయితీపై రూ.33 లక్షల విలువైన విత్తనాలిచ్చి ప్రోత్సహించారు. రానురానూ రాయితీ ఎత్తేయడంతో రైతులే పూర్తి పెట్టుబడితో సాగు చేస్తున్నారు. జిల్లాలో ఏటా సగటున 1.20 లక్షల క్వింటాళ్ల దిగుబడులు సాధిస్తున్నారు. రైతుల అవసరాలకు పోనూ సుమారు లక్ష క్వింటాళ్ల వరకు మార్కెట్లలో వ్యాపారులకు విక్రయిస్తున్నారు. ఇది స్థానిక వ్యాపారులు వీలైనంత గోదాముల్లో దాచుకొని కొంత, హోల్‌సేల్ వ్యాపారులకు ఇంకొంత విక్రయించి చేతులు దులుపుకుంటున్నారు. జిల్లా జనాభా అవసరాలను బట్టి ఉత్పత్తి లేకపోవడంతో ఏటా నాలుగైదు మాసాలు గడిస్తే సరకు ఖాళీ అయి.. రానురాను కొరత ఏర్పడుతోంది. దీన్ని వ్యాపారులు మరింత అసులుగా తీసుకుని మరింత ధరపెంచి వినియోగదారులకు అంటగడుతున్నారు.

రైతుకు మొండిచేయి.. ఉల్లి సాగు చేస్తున్న జిల్లా రైతాంగానికి ఏటా మొండిచేయి ఎదురవుతుంది. సాగుకు సర్కారు నుంచి ప్రోత్సాహం లేకపోవడం, సరకును సరిపడా నిల్వ చేసుకునేందుకు ప్రభుత్వ శీతల గిడ్డంగులు అందుబాటులో లేకపోవడంతో రైతులు చేతికందిన పంటను వెంటనే మార్కెట్‌కు తరలిస్తున్నారు. సరుకు ఎక్కువగా మార్కెట్‌కు రాగానే వ్యాపారులు ధరలను అమాంతం తగ్గించేస్తున్నారు. కిలోకు సగటున రైతుకు కనిష్ఠంగా రూ. 4.50 నుంచి గరిష్ఠంగా రూ. 8.50 పలికింది. అదే రోజు వినియోగదారుడికి వ్యాపారి నుంచి హోల్‌సేల్ వ్యాపారి ద్వారా రిటైల్ వ్యాపారికి చేరేలోగా కిలోకు రూ.12 వినియోగదారుడికి చేతికందింది. ఏటా రైతులకు సీజన్‌లో వ్యాపారుల చేతిలో మోసపోవడం ఆనవాయితీగా వస్తోంది.



మోపాల్ మండలం సిరిపూర్‌కు చెందిన అన్నం సాయారెడ్డి గత సీజన్‌లో ఎకరంన్నర పొలంలో ఉల్లిసాగు చేశారు. అందులో సగం పంట దెబ్బతినగా మిగతాది చేతికందింది. కేవలం 70 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. నిజామాబాద్ నగరంలోని శ్రద్ధానంద్ గంజ్‌లో విక్రయిస్తే క్వింటాలుకు రూ.730 ధర వచ్చింది. అంటే కిలో రూ.7.30. ఇప్పుడు అదే మార్కెట్‌లో వినియోగదారుడికి కిలో ఉల్లిగడ్డ రూ.30 వస్తోంది. మూడు నెలలు గడిచే సరికి ధర నాలుగు రెట్లు ఎగబాకింది.

మేం పండించిన పంటను మేమే కొనుగోలు చేసుకునే పరిస్థితి

...శ్రీనివాస్, వినియోగదారుడు, కుర్నాపల్లి, ఎడపల్లి మండలం.



వ్యవసాయోత్పత్తులు పండించే మేమే తిరిగి మార్కెట్‌లో ఎక్కువ ధరకు సరకు కొనుగోలు చేసుకొనే పరిస్థితి ఏర్పడుతోంది. మార్కెట్ సౌకర్యాలు లేకపోవడం, వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి రెట్టింపు ధరకు తిరిగి అమ్మడం జరుగుతుంది. దీంతో వినియోగదారులకు, రైతుల కంటే మధ్య దళారులే లాభపడుఉన్నారు.

రవాణా ఖర్చు పెరిగింది

...శేఖ్ రఫీక్, హోల్‌సేల్ వ్యాపారి, గాంధీగంజ్,



గుజరాత్, మహారాష్ట్ర నుంచి ఇక్కడికి తీసుకోస్తున్నాం. ఒక్కో లారీకి రవాణా ఖర్చు రూ.9 వేలు అవుతుంది. అక్కడ కిలోకు 18 కొన్న ఇక్కడ కనీసంగా రూ. 24 హోల్‌సేల్‌గా అమ్ముకునే పరిస్థితి.

శ్రీరస్తు.. ముహూర్తం మస్తు

(మొదటి పేజీ తరువాయి) మాసాలన్నింటిలో శ్రావణం విశిష్ఠమైందిగా భావిస్తారు. ఈ నెలలో దశమి, ఏకాదశి రోజులు చాలా శ్రేష్టమైనవిగా భావిస్తారు. త్రయోదశి, చతుర్థశి, అమావాస్య ఉండడంతో ఈనెల 17,18 తేదీల్లో పెళ్లి చేసుకోవడానికి చాలా మంది ముహూర్తం ఖరారు చేసుకొన్నారు. మళ్లీ భాద్రపదం, ఆశ్వయుజమాసం తర్వాత కార్తీకమాసంలో మాత్రమే శుభఘడియలు ఉన్నాయి. అంతేకాకుండా మాఘమాసం (ఫిబ్రవరి)లో ఇలాంటి అరుదైన ఘడియలు వస్తాయి. అందుకే ఈరెండు రోజుల్లోనే వివాహసంబరాలను నిర్వహించేందుకు ఆసక్తిచూపుతున్నారు. రెండు రోజులు నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో 3600 వరకు పెళ్లిళ్లు జరగనున్నాయి. ఒక్కో పురోహితుడు ఈ రెండురోజుల్లో కనీసం రెండు నుంచి ఆరువరకు పెళ్లిళ్లు చేయనున్నారు. కల్యాణమండపాలు, మందిరాలు, విద్యాసంస్థల ప్రాంగణాలు, ఖాళీప్రదేశాలన్నీ కల్యాణవేడుకలతో నిండిపోనున్నాయి.

రెండు రోజులే బాగుంది



తెలుగు కాలమాని.. పంచాంగం ప్రకారంగా శ్రావణంలో దశమి, ఏకాదశి రోజులు చాలా విశేషమైనవి.

☛ గురువారం మృగశిరనక్షత్రం దశమి తిథితో రావడం చాలా మంచిది. అన్నిరాశులవారికి, రోజంతా పెళ్లి చేసుకునే ముహూర్తంగా ఉంది. కుజుడు ఉచ్ఛస్థితిలో ఉన్నాడు. దాంపత్యసుఖ జీవనం బాగుంటుంది.

☛ శుక్రవారం ఏకాదశితో పాటు శుక్రుడు దినాధిపతిగా ఫలాలను అందిస్తాడు. **- అరుణ్‌కుమార్‌శర్మ, జ్యోతిష్యపండితుడు, పంచాంగకర్త**

రాశి.. ప్రకారం నాటే మొక్కలు	మేషం	వృషభం	మిథునం	కర్కాటకం	సింహం	కన్య	తుల	వృశ్చికం	ధనస్సు	మకరం	కుంభం	మీనం
రాశి / నాటేమొక్క	ఎర్రచందనం	మద్ది	పనస	మోదుగ	బండారి	మామిడి	పొగడ	కదారి	రావి	సీసం	జమ్మి	మర్రి

శుభవనం



న్యూస్‌టుడే-కామారెడ్డి

జీవితంలోని శుభఘడియల్ని పది కాలల పాటు పదిలంగా దాచుకునేందుకు ఇదో సువర్ణావకాశం. విందులు, వినోదాలు, విలాసాల జోలికి వెళ్లకుండా ప్రకృతితో మమేకమై పచ్చని జీవితానికి శ్రీకారం చుట్టే విశేష సందర్భమిది. ప్రత్యేక రోజున ఓ మొక్కను నాటి భవిష్యత్తు తరాలకు మార్గదర్శకులయ్యేందుకు మార్గదర్శనమిది. తమ విశేషరోజున నాటే ఒక్కో మొక్క వనంగా మారి ఆహ్లాదకరమైన వాతవరణం, స్వచ్ఛమైన గాలి, పర్యావరణంలో సమతుల్యతోపాటు వర్షాలు కురిసేందుకు దోహదపడతాయి.

ప్రత్యేక ఉత్సవానికో మొక్క ■ నాలుగు వనాలు
కామారెడ్డి జిల్లా కేంద్రంలో మొదలైన పనులు

ప్రజల భాగస్వామ్యంతో తమ జీవితంలోని విశేషరోజుల ఉత్సవాలు భావితరాలకు ఆదర్శంగా ఉండేలా కామారెడ్డి జిల్లా యంత్రాంగం మనకో అవకాశాన్ని కల్పిస్తోంది. హరితహారం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వినూత్నంగా రాశివనాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. పిల్లలు, పెద్దల పుట్టినరోజు, పెళ్లిరోజు, ఉద్యోగం పొందిన, తొలి వేతనం అందుకున్నా, పదోన్నతి పొందినా.. ఇతరత్రా తమ ఇంట్లో జరిగే శుభవేడుకల్ని గుర్తుంచుకునేలా ఆ రోజున ఓ మొక్క నాటితే.. మన పిల్లలు ఎదిగి ప్రయోజకులై.. పది మందికి మేలు చేకూర్చేవారుగానో.. ఉపాధి అవకాశాలు కల్పించే వ్యక్తులుగా మారినట్లుగానే.. ఓ మంచి రోజున మనం నాటిన మొక్క ఎదిగి ఎంతో మందికి నీడనివ్వటంతోపాటు వర్షాలు సమృద్ధిగా కురిసేందుకు దోహదపడుతుంది. తద్వారా జనానికే కాదు..కోట్లాది జీవరాశులకు మేలు చేకూర్చినవారమవుతాం. వివిధ కార్యక్రమాల పేరిట రూ. వేలు, లక్షలు ఖర్చు పెడుతున్న నేటి రోజుల్లో.. కొంత వ్యయంతో భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడే కార్యక్రమంలో మనవంతుగా భాగస్వాములవ్వాలని జిల్లా యంత్రాంగం పిలుపునిస్తోంది. మన చెంతన ఉన్న రాశివనంలో మొక్కను నాటి, పచ్చటి'వనం'లో తమ వంతుగా చేయూతనిచ్చేందుకు అవకాశం కల్పిస్తోంది.

పచ్చదనం కనుమరుగై పర్యావరణంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. స్వచ్ఛమైన గాలి, నీరు దొరకని పరిస్థితులు నెలకొన్నాయి. అంతరించిపోతున్న పచ్చదనాన్ని తిరిగి పెంపొందించే ఉద్దేశంతో రాష్ట్రప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని చేపట్టింది. తమ నివాస పరిసరాలు, పంటపొలాలు, ఇతర ప్రాంతాల్లో విరివిగా మొక్కల్ని నాటేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఆయా రంగాలు వేగంగా దూసుకుపోతున్న నేటి రోజుల్లో పలువురు తమ ఇంట్లోని వ్యక్తుల పుట్టినరోజులు, పెళ్లిరోజులు, ఇతరత్రా శుభ కార్యక్రమాల్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందుకోసం భారీ మొత్తంలో ఖర్చు చేసి సమాజంలో తమ కంటూ ప్రత్యేక గుర్తింపు ఉండాలని తహతహలాడుతున్నారు. అయితే పది కాలల పాటు గుర్తుండే పనులు మాత్రం చేయటం లేదు. అయితే కొద్దిపాటి వ్యయంతో తమ జీవితంలోని అమృతఘడియల్ని సమాజానికి ఉపయోగపడేలా చేసే ఉద్దేశంతో రాశివనాల ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం నాంది పలికింది. రాష్ట్రంలో ఇలాంటి వనాలు ఆయా చోట్ల ఉన్నప్పటికీ, ప్రజల భాగస్వామ్యంతో పలువురికి ఉపయోగపడేలా తీర్చిదిద్దాని జిల్లా పాలనాధికారి సత్యనారాయణ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డితోపాటు నాగిరెడ్డిపేట మండలం మాల్తుమ్మెదలో నాలుగు రాశి వనాలు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లా కేంద్రంలో డిగ్రీ కళాశాల ఆవరణలో రాశివనం ఏర్పాటవుతోంది. ఇప్పటికే ఇక్కడ పనులు మొదలయ్యాయి. మొదటి విడతగా పాలనాధికారి రూ. 5 లక్షల నిధుల్ని విడుదల చేశారు. మరికొన్ని నిధులు ప్రజాప్రతినిధుల కోటా నుంచి సైతం కేటాయించే విధంగా చూడనున్నారు.

ఇదీ ప్రధాన ఉద్దేశం

రాశుల ప్రకారం వ్యక్తులు ఒక చోట మొక్కలు నాటినట్లయితే అది ఒక వనంగా రూపుదాలుస్తుంది. తమకు నచ్చిన సమయంలో వెళ్లి చూసుకోవచ్చు. వనంగా మారటం వల్ల అక్కడ పలువురు నిత్యం వెళ్లి సేదతీరటానికి ఆస్కారముంటుంది. ఆహ్లాదకరమైన వాతవరణం ఏర్పడుతుంది. కుటుంబసభ్యులతో కలిసి వెళ్లి అక్కడ సేద తీరే విధంగా ఏర్పాట్లు చేస్తారు. ప్రశాంతమైన వాతవరణం ఏర్పడటంతోపాటు వర్షాలు సమృద్ధిగా కురిసేందుకు వనం తోడ్పడుతుంది.

రాశి వనమంటే..

తమ జన్మరాశులను బట్టి మొక్కలు నాటవచ్చు. రాశివనంలో తమ రాశి ప్రకారం మొక్కను నాటేందుకు వాటిని అందుబాటులో ఉంచుతారు.

చదువులమ్మ చెంతనే..

జిల్లా కేంద్రంలో రాశివనాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేస్తున్నారు. నిర్వహణ బాధ్యతను డిగ్రీ కళాశాల అధ్యాపకులకు అప్పగించారు. జూనియర్, డిగ్రీ కళాశాలకు చెందిన 11 మంది అధ్యాపకులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. రెండు కళాశాలల మధ్య ఉన్న ఖాళీ స్థలాన్ని రాశివనం కోసం ఎంపిక చేశారు. నేలను చదును చేసి మొక్కలు నాటేందుకు అనుకూలంగా మార్చారు. జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాలకు ఓ ప్రత్యేకత ఉంది. దశాబ్దాల క్రితం రైతులు, స్థానికుల విరాళాలు, వారి సహాయ సహకారాలతో డిగ్రీ కళాశాల ఏర్పడింది. 265 ఎకరాల స్థలంతోపాటు, ఐదెకరాల విస్తీర్ణంలో సువిశాలమైన భవనాన్ని నిర్మించారు. ఆనాడు రైతులు, ప్రముఖుల కృషి ఫలితంగా ఏర్పడిన ఈ విద్యాకేంద్రం వేలాది మందికి జ్ఞానాన్ని ప్రసాదించింది. అప్పట్లో తలా ఓ చెయ్యి వేయటంతో ఎంతో మంది ఉన్నతులుగా ఎదిగేందుకు దోహదపడుతోంది. ఇప్పుడు ప్రకృతి సమతుల్యత కోసం ఓ పచ్చటివనాన్ని చదువులమ్మ చెంతనే ఏర్పాటు చేస్తున్నారు. కళాశాల ఏర్పాటుకు నాంది పలికిన ప్రతి ఒక్కరిని నేడు ఎంతో మంది జ్ఞాపకం చేసుకుంటున్నట్లుగానే రాశివనంలో మొక్క నాటి మన పేర్లు కూడా ఈ ప్రాంతంలో చిరస్థాయిగా గుర్తుంచుకునే అవకాశాన్ని పొందవచ్చు.



జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల ఆవరణలో రాశివనం ఇలా రూపు దిద్దుకోనుంది (నమూనా చిత్రం)

భవిష్యత్తు తరాల కోసం



పచ్చదనం లేక ప్రస్తుతం మనం అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం. పరిస్థితి ఇలాగే ఉంటే భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు దొరకాలంటే ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటాలి. కాసేపు పచ్చికబయళ్లలో సేద తీరుదామంటే కూడా అవి లేవు. అందుకే జిల్లాలో రాశి వనాలు ఏర్పాటు చేస్తున్నాం. ఇక్కడ ప్రజలు తమ రాశుల ప్రకారం మొక్కలు నాటుకోవచ్చు. ఇందుకు ప్రత్యేక ఏర్పాట్లు ఉంటాయి. పచ్చిక బయళ్లు, నడక కోసం దారి, కూర్చొని సేద తీరేందుకు బల్లలు, ఇతర వసతులు కల్పిస్తాం. ఉద్యానాలుగా తీర్చిదిద్దుతాం. ఇక్కడ నాటే మొక్క పది కాలల పాటు మనకు గుర్తుగా ఉంటుంది. - సత్యనారాయణ, జిల్లా పాలనాధికారి

ప్రత్యేకంగా..

జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసే రాశివనాన్ని ప్రత్యేకంగా తీర్చిదిద్దనున్నారు. ప్రజలకు ఉదయం, సాయంత్రం నడకకు ఉపయోగపడే విధంగా తగు ఏర్పాట్లు చేస్తారు. మొదట రెండు ఎకరాల్లో చేపట్టాలని భావించి ప్రస్తుతం ఏడెకరాలకు విస్తరించారు. ఇదే ప్రాంతంలో మొదటి విడత హరితహారంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాటిన మొక్క కూడా ఉంది. మధ్యలో రాశి ప్రకారం మొక్కలు, చుట్టూ వివిధ రకాల మొక్కలు పెంచుతారు. మధ్యలో పచ్చిక బయళ్లు ఉంటాయి. పచ్చదనం మధ్యన నడకదారి ఉంటుంది.

నేరుగా నాటే విధంగా ఏర్పాట్లు



ఆసక్తి ఉన్న వారు నేరుగా రాశివనానికి వచ్చి మొక్కలు నాటుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నాం. మొక్క నాటి వెళ్లిన తర్వాత సంరక్షణ బాధ్యత మాదే. ఇందుకు కొంత సొమ్ము చెల్లించాల్సి ఉంటుంది. - సుధాకర్, రాశివనం కన్వీనర్, కామారెడ్డి

పర్యావరణానికి మేలు



మొక్కలు నాటి సంరక్షిస్తే పర్యావరణానికి మేలు జరుగుతుంది. జీవరాశులకు మేలు చేసినవారమవుతాం. రాశి ప్రకారమే కాకుండా జన్మనక్షత్రం ప్రకారం కూడా మొక్క నాటవచ్చు. మొక్కను మేమే అందిస్తాం. - సుచరణ్, అధ్యాపకుడు, రాశివనం సభ్యుడు

యువజనం సేవలో మమేకం

రాణిస్తున్న లింగాయపల్లి యువసేన

న్యూస్‌టుడే, కామారెడ్డి గ్రామీణం

సమాజం బాగు కోసం పరితపించే వారు కొందరైతే.. తమ స్వార్థ ప్రయోజనాలు ఆశించి పనిచేసేవారు ఇంకొందరు.. మొదటి కోవకు చెందిన వీరు నిస్వార్థంగా సేవా కార్యక్రమాలు చేపడుతు సత్తా చాటుతున్నారు.. యువజన సంఘంగా ఏర్పడి సేవల్లో మమేకమై తమకు ఎవరూ సాటి లేరని నిరూపిస్తున్నారు కామారెడ్డి మండలం లింగాయపల్లి యువసేన ప్రతినిధులు.

కామారెడ్డి మండలం లింగాయపల్లి యువకుల కృషి అంతాఇంతా కాదు. సమాజానికి ఎంతో కొంత మేలు చేయాలనే తపన వారిది. చేయిచేయి కలిపి తమవంతు చేయూతనందించేందుకు ఈ యువకులు నడుం బిగించారు. గ్రామంలో సేవా కార్యక్రమాలు చేపడుతూ తోటివారికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. సొంతూరికి మేలు చేయాలనే తపనతో ముందడుగు వేస్తున్నారు. పేదలకు బాసటగా నిలవడంతో పాటు ప్రగతి పనులు చేపట్టడంలో తమవంతు భాగస్వాములవుతున్నారు.

చేపట్టిన కార్యక్రమాలు

- గ్రామంలో ఉచిత మెగా ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు.
- లయన్స్‌క్లబ్ సహకారంతో నేత్ర, దంత శిబిరాలను ఏర్పాటు చేశారు.
- పాఠశాల ప్రధాన రహదారి వద్ద, గ్రామానికి వెళ్లే మూలమలుపుల వద్ద ప్రమాదాలకు ఆస్కారం లేకుండా సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు.
- పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్‌లు పంపిణీ చేశారు.
- జాతీయ పండగల సందర్భంగా విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేస్తున్నారు.
- మధ్యాహ్న భోజనం కోసం విద్యార్థులకు పళ్లాలను వితరణ చేశారు.
- గ్రామంలో పచ్చదనం- పరిశుభ్రతకు తగిన ప్రాధాన్యం ఇస్తారు.
- పాలిథిన్ వాడొద్దని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.
- ఏటా క్రికెట్ టోర్నీ నిర్వహించి బహుమతులు ప్రదానం చేస్తున్నారు.
- పాఠశాల అభివృద్ధి, రోడ్డు మరమ్మతులు, నీటి సౌకర్యం, పేద విద్యార్థుల చదువు కోసం ఆర్థిక సాయం అందిస్తున్నారు.

ఆవిర్భావం ఇలా..

గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు జరగడం లేదని భావించి తామే ఏదైనా చేయాలని కొందరు యువకులు భావించారు. అనుకున్నదే తడవుగా కార్యాచరణ ప్రారంభించారు. నాలుగేళ్ల క్రితం 16 మంది సభ్యులతో ప్రారంభించిన ఈ యువసేనలో ప్రస్తుతం 30 మంది సభ్యులు ఉన్నారు. వీరంతా ఆర్థికంగా స్థితిమంతులు కారు. అందరూ స్వయం ఉపాధిపై ఆధారపడ్డ వారే. ప్రతినెలా మొదటి ఆదివారం సమావేశమై గ్రామంలో ఉన్న సమస్యలపై చర్చించుకొని సమస్య పరిష్కారానికి కావాల్సిన నిధులను సమకూర్చుకొని పనులు చేపడుతున్నారు.



యువసేన సభ్యులు

గ్రామస్థులకు రక్షిత నీరు



- ప్రసాద్, యువసేన అధ్యక్షుడు

యువసేన ఆధ్వర్యంలో గ్రామస్థులకు శుద్ధి జలాన్ని అందించాలని నిర్ణయించాం. ఇందుకోసం బాలవికాస స్వచ్ఛంద సంస్థను సంప్రదించాం. దాతల సహకారంతో రూ. లక్ష వరకు నిధులు సమకూర్చి శుద్ధి జలాన్ని సరఫరా చేస్తాం. సభ్యులమంతా సేవా కార్యక్రమాల్లో ముందుంటామని ప్రతిజ్ఞ చేశాం.


పచ్చదనంగా మారుస్తాం



- మహేందర్, యువసేన సభ్యుడు

గ్రామంలో పరిసరాల పరిశుభ్రత ప్రధానమైంది. యువకులంతా నడుంబిగించి పచ్చదనంగా మార్చడానికి పాటుపడుతున్నాం. గ్రామానికి అవసరమయ్యే కనీస సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం.

ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం



- బాపురెడ్డి, యువసేన సభ్యుడు

గ్రామంలో అభివృద్ధి కుంటుపడింది. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా మా సంఘం కృషి చేస్తోంది. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతాం. దాతల సహకారంతో యువసేన ఆధ్వర్యంలో గ్రామ రూపురేఖలు మారుస్తాం.

స్వచ్ఛ పాఠం మరిచారా ?

మండల కేంద్రంలో బాలికల ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం చేయాలంటే విద్యార్థులు జంకుతున్నారు. తినేచోటే పందులు సంచరించడంతో వాటిని తరుముకుంటూనే భోజనం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. అసలే వ్యాధుల కాలం కావడంతో తల్లిదండ్రులు భయపడుతున్నారు. మధ్యాహ్న సమయంలో పాఠశాల గేటును తీయడంతో పందులు లోపలికి ప్రవేశిస్తున్నాయి. వాటిని నియంత్రించే వారు లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. ఇకనైన పందుల సంచారం లేకుండా నివారించాలని విద్యార్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఎల్లారెడ్డి



పర్యావరణ హితం యువకుల పథం

ఛత్రపతి శివాజీ ఫౌండేషన్ సభ్యుల సేవలు ప్రశంసనీయం



బీబీపేటలో మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు (పాతచిత్రం)

న్యూస్‌టుడే, బీబీపేట(దోమకొండ)

సమాజానికి మంచి చేయాలని మారుమూల గ్రామ యువకులు తలచారు. పెరుగుతున్న వాతావరణ కాలుష్యాన్ని తగ్గించే మార్గాన్ని మొదటి లక్ష్యంగా ఎంచుకున్నారు. పర్యావరణ కాపాడడంతోపాటు పచ్చదనాన్ని పెంచాలనే తపనతో కులమతాలకతీతంగా ఒకే తరగతి విద్యార్థులంతా కలిసి ఒక సంఘంగా ఏర్పడి, పర్యావరణాన్ని పరిరక్షణకు కృషి చేస్తున్నారు. గత ఆరేళ్లుగా వారు మట్టి వినాయకుల విగ్రహాలను తయారు చేసి బీబీపేట ప్రాంతంలో వితరణ చేస్తున్నారు. ఆ ఫలితాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ భేష్ అనిపించుకుంటున్నారు. అలాగే మొక్కల సంరక్షణతోపాటు పెంచుతూ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. వారే బీబీపేట మండల కేంద్రంలోని ఛత్రపతి శివాజీ ఫౌండేషన్ సభ్యులు.

దోమకొండ మండలం బీబీపేట బాలుర పాఠశాలలోని 1996-97లో పదో తరగతి చదివారు. 60 మంది పూర్వ విద్యార్థులంతా కలిసి ఛత్రపతి శివాజీ యూత్‌గా ఏర్పడి.. చిన్న పాటి సేవా కార్యక్రమాలు నిర్వహించి స్థానికుల ప్రోత్సాహంతో ముందడుగు వేశారు. ఈ క్రమంలో నెలకు రూ. 500 నుంచి రూ. వెయ్యి వరకు పొదుపు చేసుకొని ఛత్రపతి శివాజీ ఫౌండేషన్ ఏర్పాటు చేశారు. ఈ సంఘం ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ-పచ్చదనం పెంపు వంటి విషయాలపై ప్రత్యేక కార్యాచరణ కొనసాగిస్తున్నారు.

ఆరేళ్లుగా మట్టి ప్రతిమల వితరణ

వీరు గత ఆరేళ్లుగా మట్టి వినాయకుల విగ్రహాలను వితరణ చేస్తున్నారు. పంపిణీ చేయడమే కాకుండా మట్టి వినాయకులతో కలిగే లాభాలను వివరిస్తూ... చైతన్యం కల్పిస్తున్నారు. 2012 నుంచి మట్టి ప్రతిమలను తెచ్చి బీబీపేటతో పాటు ఇతర గ్రామాల్లో పంపిణీ చేసి, గ్రామీణుల్లో చైతన్యం తెస్తున్నారు. ఏటా రూ. 50 వేల నుంచి రూ. 80 వేలు ఇందు కోసం ఖర్చు చేస్తున్నారు. ఏటా వెయ్యి మట్టి గణేశులను బీబీపేట, పరిసర గ్రామాల్లో పంపిణీ చేస్తున్నారు. ఈ ఏడాది కూడా ప్రణాళిక సిద్ధం చేశారు. రసాయనాల ప్రతిమలను నిమజ్జనం చేస్తే జీవరాశులకు హాని కలగడంతోపాటు భవిష్యత్తులో పరిణామాలు ఇబ్బందికరంగా మారుతాయని చైతన్యం కల్పిస్తున్నారు. దీంతో గ్రామాల్లో చైతన్యం వస్తోంది. కొందరు మట్టి ప్రతిమలను తయారు చేయించుకుంటున్నారు.

పచ్చదనంలోనూ భేష్...

హరితహారం కార్యక్రమం రాక ముందే ఛత్రపతి శివాజీ ఫౌండేషన్ సభ్యులు పచ్చదనం కోసం పాటు పడ్డారు. బీబీపేటతో పాటు దోమకొండ ప్రాంతంలో ఏటేటా వెయ్యికి పైగా మొక్కలు నాటి వాటి సంరక్షణ చర్యలు చేపడుతున్నారు. గత మూడేళ్ల నుంచి వరుసగా వారు మొక్కలు నాటి సంరక్షించారు. నేడు అవి పెరిగి పెద్దవయ్యాయి. బీబీపేట ఠాణా, బీబీపేట సంత, దోమకొండ జూనియర్ కళాశాల, బీబీపేట ఎల్లమ్మ గుడి ఆవరణలో నాటిన మొక్కలు నేడు ఏపుగా పెరిగి పచ్చదనాన్ని పంచుతున్నాయి. బీబీపేట సంతలో ప్రత్యేకంగా బిందు సేద్యం ద్వారా మొక్కలు నాటి సంరక్షించారు. బీబీపేట సంతలో వీరు నాటిన మొక్కలు నేడు చెట్లుగా మారి వ్యాపారులకు, స్థానికులకు నీడనిస్తున్నాయి. వీరు పాలిథిన్ నిషేధానికి సైతం నడుం బిగించారు. పాలిథిన్ సంచుల వాడకం తగ్గించటం కోసం జనపనార సంచులను పంపిణీ చేశారు. మహిళలకు కుట్టు శిక్షణలో ఉపాధి, యువతీ యువకులకు విజ్ఞానం అందించేందుకు డిజిటల్ తరగతులు, ఉపాధి, విద్యార్థులకు చదువులు, క్రీడల్లో ప్రోత్సహించి నగదు అందజేత, యువకులను ఉన్నతులుగా తీర్చిదిద్దేందుకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు.



బీబీపేటలోని సంతలో పెరిగిన చెట్లు

వీటిని పరిరక్షణ కోసం...



మా వంతుగా పర్యావరణాన్ని పరిరక్షించడానికే మట్టి వినాయకుల విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. వీటిని ప్రతిష్ఠించడం వల్ల కలిగే లాభాలను వివరిస్తూ గ్రామీణుల్లో చైతనం తెస్తున్నాం. రసాయనాల వాడకం వల్ల కలిగే అనర్థాలను ఏటా వివరిస్తుండడంతో ప్రజల్లో చాలా మార్పు వచ్చింది. చాలా గ్రామాల్లో ఇప్పుడు సొంతంగా మట్టి గణేశులను తయారుచేసుకొని ప్రతిష్ఠిస్తున్నారు. - పెరమాండ్ల గౌడ్, ఫౌండేషన్ ప్రతినిధి, బీబీపేట

గ్రామ పంచాయతీ తోడ్పాటు



పచ్చదనం కోసం ఆరేళ్ల క్రితమే ఫౌండేషన్ సభ్యులమంతా కలిసికట్టుగా మొక్కలు నాటి సంరక్షణ చర్యలు చేపట్టాం. నాడు మేం నాటిన మొక్కలు పెరిగి పెద్దవై, పచ్చదనం పంచుతున్నాయి. చాలా సంతోషంగా ఉంది. బీబీపేట సంతలో చెట్లుగా మారాయి. ఫౌండేషన్ ఆధ్వర్యంలో డ్రిప్ ఏర్పాటు చేసినప్పటికీ, నీటిని అందించడంలో పంచాయతీ అధికారులు, సిబ్బంది తోడ్పాటు అందించారు. - స్వామిగౌడ్, ఫౌండేషన్ ప్రతినిధి, బీబీపేట

ఆధునిక దేవాలయాలు.. విజ్ఞాన భాండాగారాలుగా పిలువబడే గ్రంథాలయాల్లో సమస్యలు తిష్ట వేస్తున్నాయి. అసౌకర్యాలకు నిలయాలుగా మారుతున్నాయి. గత రెండేళ్లుగా వీటిని నడిపించే జిల్లా పాలకవర్గం లేక పోవటం శాపంగా మారింది. శాఖ గ్రంథాలయాలను నిర్వహించే సిబ్బంది లేరు. ఇంకో పక్క గ్రామకార్యదర్శులు, గ్రంథాలయ సంస్థ సిబ్బంది అలసత్వం వల్ల రూ. లక్షల్లో సెస్ బకాయిలు రావడంలేదు. స్థానికసంస్థలు ప్రజల నుంచి ఇంటిపన్ను వసూల్లో భాగంగా గ్రంథాలయసెస్ వసూలు చేస్తున్నారు. అయితే వాటిని గ్రంథాలయసంస్థకు చెల్లించడంలేదు. వసూలు చేయాల్సిన గ్రంథాలయ సిబ్బంది కనీసం నోటీసులు కూడా పంపించడంలేదు. దీంతో గ్రామస్థాయి పుస్తక నిక్షిప్త కేంద్రాలు, గ్రామీణ గ్రంథాయాల ఆలన, పాలన కరవై అవి మూత పడుతున్నాయి. గ్రంథాలయాలపై సహ చట్టం ద్వారా వెల్లడైన అంశాలతో ప్రత్యేక కథనం.

జమ చేయరు వెతలు తీర్చరు


పడకల్‌లో మూతపడిన గ్రామీణ గ్రంథాలయం

న్యూస్‌టుడే, వేల్పూర్

గ్రంథాలయాల్లో మౌలికవసతుల కల్పన కలగానే ఉంటోంది. గత ఆరేళ్లలో రూ. 5.74 కోట్లు సెస్ బకాయిల రూపంలో వసూలు కాగా ఇప్పటివరకు మౌలిక వసతుల కోసం రూ. 1.10 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. చాలా వాటిల్లో మూత్రశాలలు, ప్రహరీలు, అవసరమైన కంప్యూటర్లు, పుస్తకాలు లేవు. ఈ-గ్రంథాలయం కోసం 2013-14లో రూ. 2.15 లక్షలు, 2015 నుంచి 2016 వరకు రూ. 8.77 లక్షలు ఖర్చు చేశారు. అయినా ఇంకా పూర్తిస్థాయిలో ఈ-గ్రంథాలయం అమల్లోకి రాలేదు. పుస్తకాలకు బార్‌కోడింగ్ అమలు కావడంలేదు. ఈ మధ్యనే జిల్లా గ్రంథాలయంతో పాటు కామారెడ్డి, ఆర్మూర్, బోధన్, ఎల్లారెడ్డి తదితర ప్రాంతాల్లో ఉన్న వాటికి రూ. 1.03 లక్షలతో 381 పుస్తకాలు సరఫరా చేసినా..పోటీ పరీక్షల కోసం సన్నద్ధం అవుతున్న అభ్యర్థులకు ఇవి సరిపోవడంలేదు.

పునర్విభజనతో తగ్గు ముఖం

2016-17 ఆర్థిక సంవత్సరంలో జిల్లాల పునర్విభజనలో భాగంగా కామారెడ్డిలో జిల్లా గ్రంథాలయం ఏర్పడటంతో రావల్సిన సెస్ బకాయిల శాతం తగ్గింది. దాదాపుగా రూ. 52 లక్షల సెస్ బకాయిలు మాత్రమే వసూలు అయ్యాయి. వీటిలో మౌలిక వసతులకు, పుస్తకాల కొనుగోలు కోసం రూ. 15 లక్షల వరకు ఖర్చు చేశారు.

రూ. 2 కోట్ల సెస్ బకాయిలు

జిల్లాలో గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలు, నగర పాలకసంస్థ, స్థానికసంస్థల నుంచి దాదాపుగా రూ. 2 కోట్ల సెస్ బకాయిలు వసూలు కావల్సి ఉంది. నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ మున్సిపాలిటీల నుంచి రూ. 50 లక్షల సెస్ బకాయిలు గత ఐదేళ్లగా పెండింగ్‌లో ఉన్నాయి. స.హ.చట్టం కింద వసూలు కావల్సిన సెస్ బకాయిల గురించి అడగగా.. నోటీసులు కూడా పంపలేదని సమాధానం ఇచ్చారు. ఇవే బకాయి వివరాల గురించి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శిని సంప్రదిస్తే.. స్థానికసంస్థలకే వివరాలు తెలుసని, తమ వద్ద ఆ వివరాలు ఉండవని సమాధానం ఇవ్వటం విడ్డూరం.

50 వరకు మూత

జిల్లాలో గ్రామ పంచాయతీల నుంచి సెస్ బకాయిలు సకాలంలో వసూలు కాక గ్రామీణ గ్రంథాలయాలు, పుస్తక నిక్షిప్త కేంద్రాలు మూత పడుతున్నాయి. ఇలా జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే సుమారు 50 వరకు మూత పడ్డాయి. ఆర్మూర్,


వేధిస్తున్న సిబ్బంది కొరత

నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల పరిధిలో 43 శాఖ గ్రంథాలయాలు, 30 గ్రామీణ గ్రంథాలయాలు, 49 పుస్తక నిక్షిప్త కేంద్రాలు ఉన్నాయి. వీటి పరిధిలో 5 రికార్డు అసిస్టెంట్ పోస్టులు, 18 అటెండరు పోస్టులు, 23 గ్రంథ పాలకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. బీబీపేట్, మాచారెడ్డి, నందిపేట్ శాఖలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయి.

గ్రామీణ గ్రంథాలయాల మూత

సమాచార హక్కు ఈనాడు ముందడుగు

జక్రాన్‌పల్లి, వేల్పూర్, నందిపేట్, డిచ్‌పల్లి, ధర్పల్లి, సిరికొండ, నవిపేట్ మండలాల్లో వీటి సంఖ్య ఎక్కువగా ఉంది. రెండు నెలల నుంచి జక్రాన్‌పల్లి మండలంలో పడకల్, ఆర్మూర్ మండలంలోని గోవింద్‌పేట్, వేల్పూర్ మండలంలోని పచ్చలనడ్కుడ గ్రామాల్లో పుస్తక నిక్షిప్త కేంద్రాలు మూతపడ్డాయి.



ఇబ్బందులు పడుతున్న పాఠకులు


గోవింద్‌పేట్‌లో మూత పడిన గ్రంథాలయం

ఖరారు కాని పాలకవర్గం

ఇటీవల రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో పాలకవర్గాలను నియమించినా.. నిజామాబాద్ జిల్లాలో మాత్రం ఇంకా పాలకవర్గం ఖరారు కాలేదు. జిల్లా గ్రంథాలయ సంస్థకు ఛైర్మన్ లేకపోవడంతో అధికారులు ఆడిందే ఆట, పాడిందే పాటగా మారింది. ప్రస్తుతం ఛైర్మన్‌గా సంయుక్త కలెక్టర్ వ్యవహరిస్తున్నారు. జేసీ ఆదేశించినా సెస్ బకాయిలు వసూలు చేయడంలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారు.


ఈ చిత్రంలో కనిపిస్తున్న పుస్తకాలు జక్రాన్‌పల్లి మండలం పడకల్ గ్రామంలో మూతపడిన గ్రామీణ గ్రంథాలయంలోనిది. గ్రంథాలయం మూతపడితే కనీసం పుస్తకాలను భద్రంగా దాచలేదు. వేరే ప్రాంతాల్లోని పాఠకులకు ఉపయోగపడేలా కూడా చేయలేదు. జిల్లాలో మూతపడిన అన్ని శాఖల్లో పుస్తకాల పరిస్థితి ఇదే విధంగా ఉండటం గమనార్హం.

సీబీఎఫ్ నిధులతో..

ఉమ్మడి జిల్లా పరిధిలో గతేడాది జిల్లా గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ యోగితా రాణా వీటి అభివృద్ధికి నిధులు విడుదల చేశారు. వాటితో జిల్లా కేంద్ర గ్రంథాలయంలో రూ. 1.85 లక్షలతో 200 కుర్చీలు కొనుగోలు చేశారు. సీబీఎఫ్ నిధులు రూ. 23,500తో నూతన తెలుగు అకాడమీ పుస్తకాలు కొనుగోలు చేసి అన్ని గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంచారు. రూ. 3 లక్షలతో శుద్ధినీటియంత్రాన్ని ఏర్పాటు చేశారు.

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు జిల్లా మహిళా జట్టు ఎంపిక

బాల్కొండ, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లో ఈ నెల 17 నుంచి 20 వరకు జరగనున్న రాష్ట్ర స్థాయి మహిళల ఖోఖో పోటీలకు జిల్లా జట్టును బుధవారం బాల్కొండలో ఎంపిక చేసినట్లు ఖోఖో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ తెలిపారు. కీర్తి, సవిత గుప్త, సంధ్య, సరస్వతి (బాల్కొండ కేజీబీవీ), అఖిల (నందిపేట ఆదర్శ పాఠశాల), శిరీష,శృతి (బాల్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల), మేఘన, శ్యామల (కామారెడ్డి), శ్రీదేవి (వర్ని),సారిక (పచ్చల నడుకుడ), రాణి (సాంఘీక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాల పోచంపాడ్), స్టాండ్‌బైలుగా మమత, కిరణ్మయిలు ఎంపికయ్యారని తెలిపారు.

కస్తూర్బా విద్యార్థులకు చోటు

బాల్కొండ, న్యూస్‌టుడే: బాల్కొండ కస్తూర్బా గాంధీ విద్యాలయానికి చెందిన ఇద్దరు విద్యార్థినులు రాష్ట్ర స్థాయి మహిళల ఖోఖో పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రత్యేకాధికారిణి చైతన్యశాంతి, పీఈటీ స్రవంతిలు తెలిపారు. నిజామాబాద్‌లో జరిగిన ఎంపిక పోటీల్లో సంధ్య, సరస్వతిలు రాష్ట్ర స్థాయికి అర్హత సాధించారు. వీరు ఈ నెల 17 నుంచి 20 వరకు హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీ ల్లో జిల్లా జట్టు తరపున పాల్గొననున్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయునులు అభినందించారు.

రాష్ట్రంలో గుర్తింపు తెచ్చేలా కృషి చేయాలి

కామారెడ్డి క్రీడావిభాగం, న్యూస్‌టుడే: కామారెడ్డి జిల్లాకు రాష్ట్రంలో గుర్తింపు తెచ్చేలా జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు కృషి చేయాలని ఉమ్మడి జిల్లాల కార్యదర్శి డి.సాయిలు పేర్కొన్నారు. కామారెడ్డిలో బుధవారం జిల్లా అథ్లెటిక్స్ సంఘం నూతన కార్యవర్గ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ ప్రాంత క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు అందేలా చూడాలన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఆడేలా ప్రోత్సహించాలని సూచించారు. క్రీడల్లో ప్రతిభ ఉన్న నిరుపేద క్రీడాకారులకు అండగా నిలువాలని సూచించారు. జిల్లా సంఘం అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి మాట్లాడారు. ప్రతిభావంతులైన గ్రామీణ క్రీడాకారులను గుర్తించి వారికి తగిన నైపుణ్యాలు నేర్పించి జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయిలో నిలిపేలా కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి పి.వెంకటి, ప్రతినిధులు గంగాధర్, మధుసూధన్‌రెడ్డి, బి.సాయిలు పాల్గొన్నారు.

కార్యవర్గం ఇదే: కామారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఏన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎం. జైపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఎస్.రమేశ్, ప్రధాన కార్యదర్శిగా పి.అనిల్‌కుమార్, ఉపకార్యదర్శిగా మహ్మద్‌బాబా, కోశాధికారిగా ఆర్.శ్రీనివాస్ ఎన్నికయ్యారు.


ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు


ప్రదర్శనలో పాల్గొన్న సిబ్బంది

అవగాహనతోనే ఆరోగ్యం

జిల్లా పాలనాధికారి సత్యనారాయణ

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉంటే సమస్యను అధిగమించవచ్చని జిల్లా పాలనాధికారి సత్యనారాయణ అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలో నిజాంసాగర్‌చౌరస్తాలో వైద్యసిబ్బంది, విద్యార్థులచే మీజిల్స్- రుబెల్లా టీకా కార్యక్రమ అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 9 నెలల నుంచి 15 ఏళ్ల మధ్య వయసున్న ప్రతి చిన్నారి ఈ టీకాను వేసుకోవాలన్నారు. పిల్లలకు టీకాలు వేయించేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో కలిసి పనిచేయాలన్నారు. టీకా ప్రాముఖ్యతను పిల్లలకు, తల్లిదండ్రులకు వివరించాలన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి మధుశ్రీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

స్థిరీకరణ.. నిరీక్షణ

- ఎత్తిపోయని తాడ్‌బిలోలి ఎత్తిపోతల
- శిథిల దశలో మోటార్లు, కాల్వలు
- కాగితాలకే పరిమితమైన నిధులు

తలాపునే గోదారి ఉన్నా వారి పంట భూములు ఎడారిగా మారే పరిస్థితి నెలకొంది రెంజల్ మండలంలోని తాడ్‌బిలోలి ఎత్తిపోతల పరిధిలోని రైతుల పరిస్థితి. తాడ్‌బిలోలిని ఆనుకొని గోదావరి నది ఉండడంతో 1985లో ఇక్కడి గ్రామాల రైతుల ప్రయోజనార్థం అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం రూ.60 లక్షల వ్యయంతో ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టింది. రెండు స్టేజీల నిర్మాణంతో 2500 ఎకరాలకు నీరందించి తాడ్‌బిలోలి, కోస్లి, ఎల్‌కేఫారం, ఫకీరాబాద్ రైతులకు ప్రయోజనం కలిగించింది. తరువాత ఎలాంటి మరమ్మతులు చేపట్టకపోవడంతో ఎత్తిపోతల పంపుమోటార్లు, పంపుహౌస్, వాగుపై నిర్మించిన అక్విడెక్టు(జలవాహ) వంతెన శిథిల దశకు చేరుకున్నాయి. దీంతో సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోయింది. ప్రధానకాల్వకు గండి పడింది. నాడు అన్నదాతకు వరప్రదాయినిగా ఉన్న ఎత్తిపోతల నేడు 400 ఎకరాలకు నీరందించని పరిస్థితి నెలకొంది.

– న్యూస్‌టుడే, తాడ్‌బిలోలి(రెంజల్)



కూలడానికి సిద్ధంగా ఉన్న వాగుపై నిర్మించిన అక్విడెక్టు వంతెన



సాగునీరు అందించే కాల్వకు గండి

గోదావరి జలాలు అందుబాటులో ఉన్నా పంపు మోటార్లు, కాల్వలు సక్రమంగా లేక నీటిని వినియోగించుకోలేని పరిస్థితి నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం సాగు నీటి రంగానికి పెద్ద పీట వేస్తున్నా ఇక్కడి నీటిపారుదలశాఖ అధికారులు మాత్రం తాడ్‌బిలోలి ఎత్తిపోతల పథకం పట్ల చిన్న చూపు చూస్తున్నారనే విమర్శలు రైతుల నుంచి వ్యక్తమవుతున్నాయి.



శిథిలదశకు చేరిన తాడ్‌బిలోలి గోదావరి ఒడ్డున ఉన్న పంపుహౌస్

ఆరుకోట్ల నిధుల మాటేమిటి..?

తాడ్‌బిలోలి ఎత్తిపోతల పథకం మరమ్మతు పనులకు కింద టేడు రూ.60 లక్షల నిధులు మంజూరయ్యాయి. టెండర్లు వేయగా పనులు చేయడానికి గుత్తేదారులు ముందుకు రాకపోవడంతో నిధులు మంజూరైనా పనుల్లో తాత్సారం జరిగింది. ఈ నిధులతో పూర్తిస్థాయి ప్రయోజనం జరుగదనే ఉద్దేశంతో నీటిపారుదలశాఖ పునరాలోచన చేసింది. రాష్ట్ర నీటిపారుదలశాఖ ముఖ్యాధికారి ఒకరు మూడు నెలల క్రితం ఈ ఎత్తిపోతలను సందర్శించి పంపుహౌస్ శిథిలదశకు చేరుకున్నట్లు గుర్తించారు. ఇక్కడి ఆయకట్టు రైతులకు పూర్తిస్థాయి ప్రయోజనం కలగాలంటే స్థిరీకరణ పనులు చేపట్టక తప్పదని పేర్కొన్నారు. అందుకు రూ.6 కోట్ల నిధులు అవసరమని తేల్చారు. ప్రతిపాదనలు తయారు చేసి రాష్ట్ర నీటిపారుదల ముఖ్య కార్యదర్శికి పంపాలని జిల్లా అధికారులను ఆదేశించారు. నేటికీ నిధుల జాడ లేదు సరికదా మరమ్మతు పనుల్లోనూ కదలిక కొరవడింది. దీంతో రైతులు ఎత్తిపోతలపై నమ్మకాన్ని కోల్పోయారు. పలువురు రైతులు సొంతంగా గోదావరి నదిలో మోటార్లు బిగించుకొని పంటలు సాగు చేస్తున్నారు. ఆర్థిక స్తోమత లేని రైతులు నిస్సహాయ స్థితిలో ఉండిపోయారు. ఈ ఎత్తిపోతల పరిధిలో చిన్న, సన్నకారు రైతులే అధికంగా ఉన్నారు.



పొదలతో నిండిన సాగునీటి కాల్వ

మంజూరు చేసి పనులు చేపట్టాలి



నిధులు వెంటనే మంజూరు చేసి తాడ్‌బిలోలి ఎత్తిపోతల స్థిరీకరణ పనులు చేపట్టాలి. అధికారులు తక్షణమే టెండర్లు వేసి పనులు ప్రారంభించాలి. గోదావరి నది తలాపునే ఉన్నా ప్రయోజనం పొందలేని పరిస్థితి ఏర్పడింది. ఎత్తిపోతల పరిధిలో అత్యధికంగా చిన్న, సన్నకారు రైతులే ఉన్నారు. వారి ప్రయోజనార్థం వెంటనే నిధులు మంజూరు చేయాలి. సాగునీటి వినియోగ సౌకర్యం ఉన్నా కాల్వలకు గండ్లు పడి వినియోగించుకోలేని పరిస్థితి తలెత్తింది. **- మౌలానా, ఎత్తిపోతల అధ్యక్షుడు**

వినాయక చవిత ఉత్సవాలకు సహకరించాలి: కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ యోగితారాణా

ప్రగతిభవన్, న్యూస్‌టుడే: ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభమయ్యే వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను శాంతి సామరస్యంతో నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని కలెక్టర్ యోగితారాణా పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని ప్రగతిభవన్‌లో బుధవారం సాయంత్రం పండగను పురస్కరించుకొని నిర్వహించిన శాంతి సమావేశంలో ఆమె మాట్లాడారు. పండగలను ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలని, ఎలాంటి రాగద్వేశాలకు వెళ్లవద్దని కోరారు. గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసే వారు తమ పూర్తి వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. మండపాలకు అవసరమైన విద్యుత్తు కోసం డీడీ చెల్లించి అనుమతి తీసుకోవాలన్నారు. అనుమతి తీసుకుంటే తాత్కాలిక కనెక్షన్ ఇస్తారని చెప్పారు. శాంతి సమావేశాలను డివిజన్, మండల స్థాయిలో నిర్వహించాలని సూచించారు. పోలీస్ కమిషనర్ కార్తికేయ మాట్లాడుతూ.. వినాయక చవిత ఉత్సవాలకు పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉందన్నారు. గణేష్ విగ్రహాల సైజ్, నిమజ్జనం సందర్భంగా ర్యాలీలో ఎంత మంది పాల్గొంటారనే వివరాలను ముందుగా పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలన్నారు. విగ్రహం ఏర్పాటు చేసిన మండపాల వద్ద కనీసం ఇద్దరూ రాత్రి పూట ఉండాలని చెప్పారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను ప్రజలు నమ్మవద్దని తెలిపారు. ఉత్సవాల సందర్భంగా డీజేకు అనుమతి లేదని..ఎవరైనా డీజే సౌండ్ పెడితే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. గణేష్ నిమజ్జనం వచ్చే నెల 5వ తేదీ, జెండా జాతరను 6వ తేదీన నిర్వహిస్తున్నందును దీనికి కావల్సిన ఏర్పాట్లు చేయాలని శాంతి కమిటీ సభ్యులు కోరారు. రథం వెళ్లడానికి రోడ్లు వేయాలని, మంచి నీటి సదుపాయం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జేసీ రవీందర్‌రెడ్డి, డీఆర్వో రమేష్, నిజామాబాద్, ఆర్మూర్ ఆర్డీవోలు వినోద్‌కుమార్, శ్రీనివాస్, ఏసీపీలు ఆనంద్‌కుమార్, శివకుమార్, వివిధ గణేష్ మండపాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తు గడువు పొడిగింపు

నిజామాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువతకు ట్యాలీ, సీసీ టీవీ, ఫైర్ అలారం, మార్కెటింగ్, మెకానిక్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ ఇన్‌ఛార్జి విమలాదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణను ఐసీఐసీ అకాడమి వారు హైదరాబాద్‌లో బీసీ స్టడీసర్కిల్ ఆధ్వర్యంలో ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉచిత వసతి, శిక్షణ అనంతరం ఉపాది అవకాశాలు సైతం కల్పిస్తుందన్నారు. ప్రస్తుతం దరఖాస్తు తేదీ ఈ నెల 18 వరకు పొడిగించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాల కోసం 8639002255 నంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు.

ముఖ్యమైన తేదీలు

★ ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో పోస్టులకు: *9 సెప్టెంబరు*
★ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పోస్టులకు: *12 సెప్టెంబరు*
★ వైద్య విధాన పరిషత్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ పోస్టులు, లెక్చరర్ పోస్టులు, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ పోస్టులకు: *15 సెప్టెంబరు*

ప్రతిభ

1857 ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు



టీఎస్‌పీఎస్‌సీ

తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిరుద్యోగులకు తీపి కబురు ప్రకటించింది. మొత్తం 2345 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. వివిధ శాఖల్లో జనరల్ రిక్రూట్‌మెంట్ కింద ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఖాళీలు, అర్హతలు, ఎంపిక విధానం మొదలైన వివరాలు..

ఫారెస్ట్ బీట్ ఆఫీసర్

మొత్తం ఖాళీలు: 1857
వయసు: 18 నుంచి 31 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతన శ్రేణి: రూ. 16,400 - 49,870
అర్హత: ఇంటర్ లేదా తత్సమాన అర్హత అవసరం.

★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.
  పేపర్ – 1: జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించిన 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు. మార్కులు: 100.
  పేపర్ – 2: జనరల్ మ్యాథమెటిక్స్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు. మార్కులు: 100.
★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్‌లో ప్రారంభం.

చివరి తేదీ: 12 సెప్టెంబరు

సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులు

★ మొత్తం ఖాళీలు: 205.
★ విభాగాల వారీగా ఖాళీలు: అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ - 41, పీడియాట్రిక్స్ - 27, అనెస్తీషియా - 39, ఆర్థోపెడిక్స్ - 5, ఈఎన్‌టీ - 20, డెర్మటాలజీ - 1, పాథాలజీ - 16, జనరల్ మెడిసిన్ - 34, సైకియాట్రిక్ - 3, రేడియాలజీ - 3, జనరల్ సర్జరీ - 16.
★ అర్హత: సంబంధిత విభాగంలో పీజీ డిగ్రీ/ డిప్లొమా లేదా తత్సమాన అర్హత అవసరం.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ. 40,270 - 93,270
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: పేపర్ - 1లో జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
  ✪ పేపర్ - 2లో సెక్షన్ - ఎ, సెక్షన్ - బి అనే రెండు విభాగాలు ఉంటాయి. సెక్షన్ - ఎలో బేసిక్ యూజీ సిలబస్ నుంచి 75 ప్రశ్నలు ఇస్తారు (అందరికీ కామన్). సెక్షన్ - బిలో సంబంధిత పీజీ డిప్లొమా/ పీజీ డిగ్రీ సిలబస్ నుంచి 75 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 300.
  ✪ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్

★ మొత్తం ఖాళీలు: 90
★ అర్హత: అగ్రికల్చర్ ఒక సబ్జెక్టుగా ఏదైనా డిగ్రీ లేదా బోటనీ/ ఫారెస్ట్రీ/ హార్టికల్చర్/ జువాలజీ/ ఫిజిక్స్/ కెమిస్ట్రీ/ మ్యాథమెటిక్స్/ స్టాటిస్టిక్స్/ జియాలజీలో గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలి లేదా కెమికల్/ మెకానికల్/ సివిల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 31 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ. 21,230 - 63,010

★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.
  పేపర్ – 1: జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించి 100 మార్కులకు 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు.
  పేపర్ – 2: జనరల్ మ్యాథమెటిక్స్ నుంచి 100 మార్కులకు 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు.
★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభమవుతాయి.

చివరి తేదీ: 12 సెప్టెంబరు

ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్

★ మొత్తం ఖాళీలు: 67.
★ అర్హత: అగ్రికల్చర్/ బోటనీ/ కెమిస్ట్రీ/ కంప్యూటర్ అప్లికేషన్స్ లేదా కంప్యూటర్ సైన్స్/ ఇంజినీరింగ్ (అగ్రికల్చర్/ కెమికల్/ సివిల్/ కంప్యూటర్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్/ మెకానికల్)/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ ఫారెస్ట్రీ/ జియాలజీ/ హార్టికల్చర్/ మ్యాథమెటిక్స్/ ఫిజిక్స్/ స్టాటిస్టిక్స్/ వెటర్నరీ సైన్స్/ జువాలజీలో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 28 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ. 31460 - 84970
★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: జనరల్ ఇంగ్లిష్ పేపర్ (100 ప్రశ్నలు ఇస్తారు. సమయం: 100 నిమిషాలు. మార్కులు: 100), మ్యాథమెటిక్స్ పేపర్ (ఎస్ఎస్‌సీ/ హయ్యర్ స్కూల్ స్టాండర్డ్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. సమయం: 100 నిమిషాలు. మార్కులు: 100)లో సాధించిన మార్కులను క్వాలిఫయింగ్ మార్కులుగా పరిగణిస్తారు. 150 మార్కులకు జనరల్ స్టడీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. ఆప్షనల్ పేపర్‌లో (ఏదైనా ఒకటి మాత్రమే) 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మరో 50 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
★ చివరి తేదీ: 12 సెప్టెంబరు

ట్యూటర్

★ మొత్తం ఖాళీలు: - 65
★ విభాగాల వారీగా ఖాళీలు: క్లినికల్ - 33. ఎంబీబీఎస్ లేదా తత్సమాన అర్హత అవసరం.
★ నాన్ - క్లినికల్ - 32. ఎంబీబీఎస్/ ఎంఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి. (మెడికల్ స్పెషాలిటీ విభాగాల్లో)
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

ఉద్యోగాలు Jobs

★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.
★ పేపర్ - 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
★ పేపర్ - 2: డిగ్రీ స్థాయిలో మెడికల్ సైన్స్, జనరల్ మెడిసిన్ నుంచి 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్‌లో.
★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్లు

★ మొత్తం ఖాళీలు: 43.
★ అర్హత: ఎంబీబీఎస్ లేదా తత్సమాన అర్హత అవసరం.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ. 40,270 - 93,780
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో ప్రశ్నలు ఇస్తారు.
  పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఉంటాయి. సమయం: రెండున్నర గంటలు, మార్కులు 150.
  పేపర్ – 2: డిగ్రీ స్థాయిలో మెడికల్ సైన్స్, జనరల్ మెడిసిన్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. మార్కులు: 300. వ్యవధి: రెండున్నర గంటలు.
★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేదీ: 15 సెప్టెంబరు

డెంటల్ అసిస్టెంట్ సర్జన్లు

★ మొత్తం ఖాళీలు: 10.
★ అర్హత: బీడీఎస్ ఉత్తీర్ణులై ఉండాలి. తెలంగాణ స్టేట్ డెంటిస్ట్స్ రిజిస్ట్రేషన్ ట్రైబ్యునల్‌లో లేదా ఏపీ స్టేట్ డెంటల్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకుని ఉండాలి.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ. 40,270 - 93,270
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహిస్తారు.

పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 150.
పేపర్ – 2: డిగ్రీ స్థాయిలో డెంటల్ సర్జరీకి సంబంధించి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 300.
★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు ఉంటుంది.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

లెక్చరర్లు

★ మొత్తం ఖాళీలు: 6
★ విభాగాలు: రేడియోలాజికల్ ఫిజిక్స్, ఫిజిక్స్
★ అర్హత: ప్రథమశ్రేణి మార్కులతో ఫిజిక్స్/ న్యూక్లియర్ ఫిజిక్స్‌లో ఎంఎస్సీ ఉత్తీర్ణతతోపాటు బార్క్ నుంచి హాస్పిటల్ ఫిజిక్స్, రేడియోలాజికల్ ఫిజిక్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రెయినింగ్ కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ. 37,100 - 91,450
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో ప్రశ్నలు ఇస్తారు.
  పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
  పేపర్ – 2: పోస్ట్ ఎంఎస్సీ డిప్లొమా స్థాయిలో రేడియోలాజికల్ ఫిజిక్స్/ మెడికల్ ఫిజిక్స్‌కు సంబంధించి 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు ఉంటుంది.
★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో అసిస్టెంట్ ఫిజియోథెరపిస్ట్

★ ఖాళీలు: 2
★ అర్హత: ఫిజియోథెరపీలో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ. 17,890 - 53,950
★ ఎంపిక: రాతపరీక్ష ఆధారంగా.
★ పరీక్షా విధానం: మొత్తం 300 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. ప్రశ్నలు ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటాయి.
  పేపర్ 1: జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. మార్కులు 150. సమయం: రెండున్నర గంటలు.
  పేపర్ 2: ఫిజియోథెరపీ (డిప్లొమా స్థాయిలో) నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు 150.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేదీ: 15 సెప్టెంబరు
వెబ్‌సైట్: **www.tspsc.gov.in**

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ

గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
✪ ఖాళీలు: హిస్టరీ, ఆర్కియాలజీ - 1.
✪ తెలుగు, ఓరియంటల్ లాంగ్వేజెస్ - 1.
✪ కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్ - 1.
✪ సోషియాలజీ, సోషల్ వర్క్ - 1.
✪ డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఛైర్ - 1.
✪ జువాలజీ - 1.
✪ బోటనీ, మైక్రోబయాలజీ - 1.
✪ మ్యాథమెటిక్స్ - 1.
✪ కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ - డీన్ - 1.
✪ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు
✪ పూర్తిచేసిన దరఖాస్తుతోపాటు 'రిజిస్ట్రార్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, నాగార్జున నగర్ - 522510, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్' పేరిట ఎస్‌బీఐలో తీసిన రూ. 2 వేల డీడీ జతచేసి పంపాలి.

చివరి తేదీ: 9 సెప్టెంబరు
వెబ్‌సైట్: **www.anu.ac.in**

బి.ఆర్.అంబేడ్కర్ యూనివర్సిటీ

శ్రీకాకుళంలోని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ యూనివర్సిటీ ఆర్ట్స్, సైన్స్ విభాగాల్లో ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
✪ వివరాలు: ఆర్ట్స్: ప్రొఫెసర్ (లా - 1, సోషల్ వర్క్ - 1)
✪ సైన్స్: ప్రొఫెసర్ (బయోటెక్నాలజీ - 1, మ్యాథమెటిక్స్ - 1, ఆర్గానిక్ కెమిస్ట్రీ - 1).
✪ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు
✪ రిజిస్ట్రేషన్ ఫీజు: రూ. 2000

చివరి తేదీ: *29 ఆగస్టు*
✪ వెబ్‌సైట్: **www.brau.edu.in**

ఐఐఎం, విశాఖపట్నం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీ చేయనుంది.
✪ ఖాళీలు: అకౌంటెంట్ -1, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (జనరల్ అడ్మినిస్ట్రేషన్) - 1, జూనియర్ ఇంజినీర్ -1, సీనియర్ లైబ్రరీ అండ్ ఇన్ఫో అసిస్టెంట్ - 1, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్ - 1.

వెబ్‌సైట్: **www.iimv.ac.in**

IBPS - RRBs Recruitment


No. of Questions: 80 **Maximum Marks: 80** **Time: 45 Mts.**

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

(37 – 39):




37. I. ✔ II. ✔
Both I and II follows.

38. I. ✔ II. ✕
Only I follows.

39. I. ✕ II. ✕
Neither I nor II follows.

40.



I. ✕ II. ✔
Only II follows.

41. 8×20 men = 8×32 women
$\Rightarrow$ 5 men = 8 women
5 men + 8 women = 16 women
$M_1D_1 = M_2\,D_2$
$\Rightarrow 8 \times 32 = 16 \times D_2$
$\Rightarrow D_2 = \frac{8 \times 32}{16} = 16$ days

42. Side of the square
$= \sqrt{1024} = 32$ cm.
$\therefore$ Length of rectangle
$= 2 \times 32 = 64$ cm.
Breadth of rectangle = 32 – 12 = 20 cm.
$\therefore$ Required ratio = 64 : 20 = 16 : 5

43. x + x + 2 + x + 4 + x + 6 + x + 8 = 220
$\Rightarrow 5x + 20 = 220 \Rightarrow x = 40$
Second lowest number of different set
$= 2 \times 40 - 37 = 43$
$\therefore$ Required sum
= 42 + 43 + 44 + 45 + 46 = 220

44. Bus fare = Rs. 420
Train fare $= 2 \times 420 \times \frac{3}{4}$ = Rs. 630
$\therefore$ Required total fare
= Rs. $(2 \times 420 + 4 \times 630)$ = Rs. (840 + 2520)
= Rs. 3360

45. Speed of tractor $= \frac{360}{12} = 30$ kmph
Speed of jeep $= 30 \times \frac{250}{100} = 75$ kmph
$\therefore$ Speed of car $= \frac{3}{5} \times 75 = 45$ kmph
$\therefore$ Average speed of car and jeep together
$= \left(\frac{75 + 45}{2}\right)$ kmph = 60 kmph

46. Gita's average earnings
$= \frac{140 + 200 + 420 + 400}{4} = \frac{1160}{4}$ = Rs. 290

47. Amount earned by Rahul and Naveen
= 180 + 260 + 340 + 160 = Rs. 940

48. Naveen's total earnings on Wednesday
= 420 + 120 = Rs. 540

49. Required difference = 240 – 200 = Rs. 40

50. Required ratio = 360 : 120 : 160
= 9 : 3 : 4

51. It is obvious from the table.

52. Percentage increase in 2006
$= \frac{-12.5 - 5.3}{5.3} \times 100 = 136$

53. Required difference
$= (14.5 - 6.6) \times 1000$ = Rs. 7900

54. Total monthly rent at Virar over the years
$= (1.1 + 2.1 + 1.8 + 3.6 + 5.5 + 7.8) \times 1000$
= Rs. 21900
$\therefore$ Required percentage $= \frac{9800}{21900} \times 100 = 45$

55. It is obvious from the table.

56. I. $5x^2 - 18x + 9 = 0$
$\Rightarrow 5x^2 - 15x - 3x + 9 = 0$
$\Rightarrow 5x(x - 3) - 3(x - 3) = 0$
$\Rightarrow (x - 3)(5x - 3) = 0$
$\therefore x = 3$ or $\frac{3}{5}$
II. $20y^2 - 13y + 2 = 0$
$\Rightarrow 20y^2 - 8y - 5y + 2 = 0$
$\Rightarrow 4y(5y - 2) - 1(5y - 2) = 0$
$\Rightarrow (4y - 1)(5y - 2) = 0$
$\therefore y = \frac{1}{4}$ or $\frac{2}{5}$
Clearly, x > y

57. I. $x^3 = 878 + 453 = 1331$
$\therefore x = \sqrt[3]{1331} = 11$
II. $y^2 = 82 + 39 = 121$
$\therefore y = \sqrt{121} = \pm 11$
$\therefore x \geq y$

58. I. $\frac{3}{\sqrt{x}} + \frac{4}{\sqrt{x}} = \sqrt{x}$
$\Rightarrow 3 + 4 = x \Rightarrow x = 7$
II. $y^3 - \frac{(7)^{7/2}}{\sqrt{y}} = 0$
$\Rightarrow y^{7/2} = 7^{7/2} \Rightarrow y = 7$
$\therefore x = y$

59. I. 9x – 4x = 54.55 + 15.45
$\Rightarrow 5x = 70 \Rightarrow x = 14$
II. $\sqrt{y + 155} = 7 + 6 = 13$
$\Rightarrow y + 155 = 169$
$\Rightarrow y = 169 - 155 = 14$
$\therefore x = y$

60. I. $x^2 + 11x + 30 = 0$
$\Rightarrow x^2 + 6x + 5x + 30 = 0$
$\Rightarrow x(x + 6) + 5(x + 6) = 0$
$\Rightarrow (x + 5)(x + 6) = 0$
$\therefore x = -5$ or -6
II. $y^2 + 7y + 12 = 0$
$\Rightarrow y^2 + 4y + 3y + 12 = 0$
$\Rightarrow y(y + 4) + 3(y + 4) = 0$
$\Rightarrow (y + 3)(y + 4) = 0$
$\therefore y = -3$ or -4
Clearly, x < y

61. The pattern of the number series is :
$7 \times 2 + 6 = 20$; $20 \times 2 + 6 = 46$
$46 \times 2 + 6 = 98$
$98 \times 2 + 6 = 202$
$202 \times 2 + 6 = 404 + 6 =$ **410**

Send your feedback to
pratibhadesk@eenadu.net

62. The pattern of the number series is :
$210 - 1^3 = 209$
$209 + 2^2 = 213$
$213 - 3^3 = 186$
$186 + 4^2 = 202$
$202 - 5^3 = 202 - 125 =$ **77**

63. (5) The pattern of the number series is :
27 + 11 = 38
38 + 33 = 71
71 + 55 = 126
126 + 77 = 203
203 + 99 = **302**

64. (3) The pattern of the number series is :
$435 - 9 \times 9 = 354$
$354 - 9 \times 8 = 282$
$282 - 9 \times 7 = 219$
$219 - 9 \times 6 = 165$
$165 - 9 \times 5 =$ **120**

65. (3) The pattern of the number series is :
$4 + 14^2 = 4 + 196 = 200$
$200 + 13^2 = 200 + 169 = 369$
$369 + 12^2 = 369 + 144 = 513$
$513 + 11^2 = 513 + 121 = 634$
$634 + 10^2 = 634 + 100 =$ **734**

Calculations (66 – 70):
$\therefore$ 25% = 75
$\therefore 100\% = \frac{75}{25} \times 100 = 300$
$\therefore$ Total females = 300
Computer Science $\Rightarrow \frac{300 \times 35}{100} = 105$
Civil Engineering $\Rightarrow \frac{300 \times 5}{100} = 15$
Electrical Engineering $\Rightarrow \frac{300 \times 20}{100} = 60$
Mechanical Engineering $\Rightarrow \frac{300 \times 15}{100} = 45$
Bio-technology = 75
Total males = 700 – 300 = 400
Computer Science $\Rightarrow \frac{400 \times 30}{100} = 120$
Civil Engineering $\Rightarrow \frac{400 \times 15}{100} = 60$
Electrical Engineering $\Rightarrow \frac{400 \times 18}{100} = 72$
Mechanical Engineering $\Rightarrow \frac{400 \times 12}{100} = 48$
Bio-technology $= 400 \times \frac{25}{100} = 100$

66. Required percent $= \left(\frac{100 - 75}{75}\right) \times 100$
$= \frac{100}{3} = 33\frac{1}{3}\%$

67. Required ratio = 120 : 105 = 8 : 7

68. Required difference
= 72 + 48 – 60 – 45 = 15

69. Civil Engineering + Computer Science :
Total students = 105 + 15 + 120 + 60 = 300
Male students = 180
$\therefore$ Required percent $= \frac{180}{300} \times 100 = 60$

70. Required average
$= \frac{45 + 75 + 48 + 100}{2} = \frac{268}{2} = 134$

71. ? = 466 + 765 – 212 = 1019
$\therefore$ Required answer = 1020

72. ? $= \frac{150 \times 150}{100} + 150$
= 225 + 150 = 375

73. ? $= \frac{300 \times 750}{1000} - 1400$
= 2250 – 1400 = 850

74. ? = 51 – 34 + 21 = 38
$\therefore$ Required answer = 40

75. ? $= \frac{900}{30} \times \frac{90}{300} \times \frac{600}{50} = 108$
$\therefore$ Required answer = 110

76. C.P. of wrist watch
$= \frac{100}{100 - \text{loss}\%} \times$ S.P.
= Rs. $\left(\frac{100}{75} \times 2400\right)$ = Rs. 3200
$\therefore$ Required S.P. of wrist watch =
Rs. $\left(\frac{125}{100} \times 3200\right)$
= Rs. 4000

77. Fifth number
$= 5 \times 56 - 4 \times 54 = 280 - 216 = 64$

78. Let the number be x.
$\therefore x + \frac{7}{9} \times \frac{35}{100} \times 900 = 325$
$\Rightarrow x + 245 = 325$
$\Rightarrow x = 325 - 245 = 80$

79. x + 4x + 5x + 60 = 360"
$\Rightarrow 10x = 300° \Rightarrow x = 30$
$\therefore$ Required difference = 5x – x
$= 4x = 4 \times 30 = 120$"


80. On dividing 1740 by 88,
the remainder = 68
$\therefore$ Required number = 68.

This model paper was prepared by subject experts of RACE Institute, Hyderabad

హాయ్! బుజ్జీ!!

కొండల్లో ఇల్లంట.. ప్రపంచంలో మిన్నంట!!

ప్రపంచంలో ఎత్తయిన ఆకాశహర్మ్యం ఏదంటే... బుర్జ్‌ఖలీఫా అని ఠక్కున చెప్పేస్తాం. మరి ప్రపంచంలో ఎత్తయిన ఇల్లేదంటే చెప్పగలరా? తెలియకపోతే ఇది చదివేయాల్సిందే.



✤ మనం పది పదిహేను అంతస్తులుండే అపార్ట్‌మెంట్లు బోలెడు చూస్తుంటాం. అందులో చాలా కుటుంబాలు నివాసముంటాయి. అయితే ప్రపంచంలో ఒకే కుటుంబం ఉండే ఎత్తయిన ఇల్లొకటుంది. పేరు 'ఫాల్కన్ నెస్ట్'.

✤ అమెరికాలో ఆరిజోనా రాష్ట్రం ఉంది. అక్కడన్నీ చాలామటుకు రాతి కొండలు. అలాంటి చోటుందీ ఇల్లు.

✤ ఇది 6,200 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. 10 అంతస్తుల్లో ఉన్న దీని ఎత్తు 124 అడుగులు. అంటే ఓ పన్నెండు అంతస్తుల అపార్ట్‌మెంట్ అంత.

✤ ఈ ఇంట్లోంచి 360 డిగ్రీల్లో చూట్టూ ఏ ప్రదేశమైనా చక్కగా కనిపిస్తుంది. ఇంకా చెప్పాలంటే ఆరిజోనా పక్క రాష్ట్రం కాలిఫోర్నియాలోని పర్వతాలు సైతం ఈ ఇంట్లోకి కనిపిస్తాయి. దీని నిర్మాణమే ఆ రకంగా చేశారన్నమాట.

✤ ఇంత పెద్ద ఇంట్లో బోలెడన్ని పడకగదులు ఉంటాయనుకుంటారేమో. దీంట్లో ఉన్నది మూడు పడకగదులు, నాలుగు బాత్రూమ్‌లే. మిగిలిన స్థలమంతా బయటి ప్రకృతి అందాలు ఎక్కడికక్కడ కనిపించేలా అద్దాలతో ఉంటుంది.

✤ ఇల్లు వేసవిలో చల్లగా, శీతకాలంలో వెచ్చగా ఉండేలా ప్రత్యేక విద్యుత్ వ్యవస్థ ఉంది.

✤ దీని యజమాని ఎంతో ఇష్టంతో 1994లో దీన్నిలా కట్టించుకున్నారు. ఆయన భార్య చనిపోవడంతో ఇప్పుడు దీన్ని అమ్మకానికి పెట్టారు. ప్రపంచంలోనే ఎత్తయిన ఇల్లు అమ్మకానికి వచ్చిందంటూ ఇది ఇప్పుడు మళ్లీ వార్తల్లోకొచ్చింది.



మన జీవిత లక్ష్యం ఆనందం కాదు, దానికి తగిన అర్హత సంపాదించుకోవడం

– ఎమర్సన్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- push = **తోయు**
- మకరం = **మొసలి**

కథ



ధ్రువ ప్రాంత ఎలుగుబంట్లు వాసన చూడటంలో మహా దిట్టలు. ఆహారం మంచులో దాగి ఉన్నా ఇవి 20 మైళ్ల దూరం నుంచే పసిగట్టేస్తాయి.

నోటు పాట్లు!

ఒక అరటి పండ్లు అమ్మే వాడి డబ్బుల డబ్బాలోకొచ్చి పడిందో పది రూపాయల కాగితం. సరికొత్తగా మెరిసిపోతోంది. అయితే దాని ముఖంలో విచారం పరుచుకుని ఉంది.

ఆ డబ్బాలో ఉన్న మిగతా డబ్బు కాగితాలు, నాణేలు మొదట ఈ కొత్త నేస్తాన్ని కుతూహలంగా చూశాయి. దాని దిగులు ముఖం చూసి ఏమైందని అడిగాయి.

"ఊహ తెలిసినప్పటి నుంచి ఒక ఇనుప పెట్టెలో ఊపి రాడక బతికాను. ఈ రోజు ఒక షావుకారు దయవల్ల బయట పడ్డాను. ఊపిరి పీల్చుకోబోయానో లేదో అతగాడు నన్ను ఒక బిచ్చగత్తె జోలెలో పడేశాడు. ఆమె దగ్గరున్న సొట్టలు పడిన సత్తు గిన్నెలోకి చేరుకున్నాను. అలాంటి చోట బతకాలంటే ఎంత కంపరమనిపించిందో. ఇంతలో ఆమె అరటిపండ్లు కొనడంతో మళ్లీ ఈ పెట్టెలో కొచ్చి పడ్డాను. మళ్లీ చీకటి, ఇరుకు, ఉక్కపోత. ఇక్కడి నుంచి ఎవడి చెమట జేబులోకి వెళ్తానో, వాడు నన్ను ఎవరి పరం చేస్తాడో, ఇలా ఎన్ని చేతులు మారాలో తలుచుకుంటేనే గాబరాగా ఉంది". అని వాపోయింది.

పక్క డబ్బులన్నీ దీని వాలకానికి నిరుత్సాహ పడ్డాయి. ఇక దాని జోలికి పోకుండా తమలో తాము కబుర్లాడుకోసాగాయి.

ఇంతలో ఆ పెట్టెలోకి చేరింది మరో పది కాగితం. చాలా ముడతలు పడి మురికిగా, చిరగడానికి సిద్ధంగా ఉన్నట్లుంది. అయితే దాని ముఖం కళకళలాడుతోంది. వచ్చిన కాసేపటికే అన్ని రకాల డబ్బులనూ నవ్విస్తూ వాటికి మంచి నేస్తమయిపోయింది.


ఈ కొత్త కాగితాన్ని కూడా పలకరించింది. కానీ అది నవ్వలేదు సరికదా! మరింత ముఖం ముడుచుకుని 'మాసిపోయిన నీ వాలకం చూస్తుంటే కొన్నాళ్లకి నా గతీ ఇంతేనేమో అని ఏడుపొస్తోంది' అంది దీనంగా.

నవ్వుతూ వింటున్న పాత నోటుని నీకథేమిటంది ఆగలేక.

'మొదట నేనూ కొన్నాళ్లపాటు ఇనపపెట్టెలో ఊపిరాడకుండానే ఉన్నాను. కానీ ఒక కుటుంబానికి భద్రతనిస్తున్నాననే ఆనందంతో బాధ అనిపించలేదు. ఈ రోజు ఒక చెప్పులు కుట్టే మనిషి చేతికి వచ్చాను. ఇందాక అతను తన వణుకుతున్న చేతులతో చెమటతో తడిచిన జేబులోంచి నన్ను తీసి ఇచ్చి అరటిపళ్లు కొని ఒకటి ఆత్రంగా తిన్నాడు. అతని ఆకలి తీర్చగలిగాననే ఆనందం ఎంత బాగుందో! ఎండరివో చెమట, మురికి అంటుకుని ఇలా అయిపోయాను. నా జీవితంలో ఎన్ని మలుపులో! ఎన్ని మజిలీలో! అయినా నాకు అడుగడుగునా ఆనందమే'. చెబుతున్న పాత నోటును ఒక చెయ్యి పైకి లాగింది.

'మరెవరి అవసరమో తీర్చే అవకాశం మళ్లీ వచ్చింది నాకు. టాటా' అని వీడ్కోలు పలుకుతూ వెళ్లిపోయింది పాత నోటు.

అసలైన ఆనందం తారసపడిన పరిస్థితుల్ని బట్టి కాదు, అలవరుచుకున్న వైఖరిని బట్టి ఉంటుందని తెలుసుకుంది కొత్తనోటు. దాని మనసు కలత తీరి తేటపడింది.



- గుడిపూడి రాధికారాణి

నవ్వుల జల్లులు!



టీచర్: హోం వర్కులో ఎవరైనా తప్పులు చేస్తే వాళ్లకు రేపు గట్టిగా దెబ్బలు పడతాయి...

చింటు: అయితే రేపు మా అన్నను తప్పకుండా తీసుకొస్తాను టీచర్!

- జీవీయస్ ప్రియంవద, అరసవెల్లి



భార్య: ఏమండీ నేనీరోజు గారెలు చేశాను...

భర్త: అయితే పళ్ల డాక్టరు అపాయింట్‌మెంట్ తీసుకొస్తాను..

భార్య: ఎందుకండీ?

భర్త: అవి తిన్నా, తినకపోయినా తర్వాత ఏం జరుగుతుందో నాకు తెలుసు కాబట్టి!

- అంజి, చౌడేపల్లి

జతపరచండి!

ఇక్కడ సినిమా పేర్లు అసంపూర్ణంగా ఉన్నాయి. పక్కనున్న పదాల్లో ఏది సరిపోతుందో కనిపెట్టి జత చేయగలరా?


1. స్వామి	ఎ. కోరి
2. ఇట్లు	బి. వేడుక చూద్దాం
3. రారండోయ్	సి. రారా
4. నిన్ను	డి. శ్రావణి సుబ్రమణ్యం

చిలిపి ప్రశ్న

రాత్రిళ్లు కూడా పగలు కనిపించేదెప్పుడు?

- ఎ. వెంకట అమ్మిరాజు, పేరూరు

దారేది?



గబగబా అనండి

నత్త నడక
చిరుత ఉరక

- ఎం.సాయిచేతన్, హైదరాబాద్

ఏది భిన్నం?



ఎవరు నేను?

నేను ఏడక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో 1,3,6,7 అక్షరాలు కలిపితే పద్యం అని అర్థం, 2,3,5,6– పాత్ర, 7,3,4– గుంపు అని అర్థం. ఇంతకీ నేనెవరిని?

1	2	3	4	5	6	7

జవాబులు: చిలిపి ప్రశ్న: కలగన్నప్పుడు! **ఏది భిన్నం:** C **జతపరచండి:** 1.సి 2.డి 3.బి 4.ఎ **ఎవరు నేను:** Problem

యూపీఎస్సీ సివిల్స్‌కు ఉచిత కోచింగ్

నిజామాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: నిజామాబాద్, కామారెడ్డి జిల్లాకు చెందిన బీసీ అభ్యర్థులకు యుపీఎస్సీ సివిల్స్(ప్రిలిమ్స్)కు హైదరాబాద్ బీసీ స్టడీ సర్కిల్‌లో ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు స్టడీ సర్కిల్ ఇన్‌ఛార్జి విమలాదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 28వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఆన్‌లైన్ స్క్రీనింగ్ పరీక్ష వచ్చే నెల 6న నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఇద్దరు పిల్లలతో సహా తల్లి అదృశ్యం

నిజామాబాద్ నేరవిభాగం, న్యూస్‌టుడే: నిజామాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం వచ్చిన ఓ తల్లితో పాటు ఇద్దరు పిల్లలు అదృశ్యమయ్యారు. ఈ మేరకు ఒకటో ఠాణాలో బుధవారం అదృశ్య కేసు నమోదైంది. వివరాలివీ.. డిచ్‌పల్లి మండలం బర్ధీపూర్ గ్రామానికి చెందిన అర్చన అనే మహిళ బుధవారం ఉదయం తన కూతురు దీక్షిత(ఐదున్నర ఏళ్లు), నాలుగేళ్ల కుమారుడిని తీసుకొని ఖలీల్‌వాడిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి వచ్చింది. అర్చనకు తోడుగా ఆమె తల్లి కూడా వచ్చింది. తిరిగి ఆసుపత్రి నుంచి బయటకు వచ్చిన అనంతరం అర్చన తన ఇద్దరు పిల్లలను తీసుకొని ఓ ఆటోలో ఎక్కింది. అప్పటి నుంచి ఆచూకీ లేకుండా పోయింది. దీంతో కుటుంబీకులు పోలీసులను ఆశ్రయించారు. అయితే మతిస్థిమితం బాగాలేక పోవటం వల్లే దారి తప్పి వెళ్లిందా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు సీసీ టీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు.



అదృశ్యమైన అర్చన, ఇద్దరు పిల్లలు

జొన్న సాగులో మెలకువలు



జొన్నను ఖరీఫ్ పంటగా ఆగస్టు, సెప్టెంబరు మాసాల్లో విత్తుకోవచ్చని మండల వ్యవసాయ విస్తరణాధికారిణి హారిక తెలిపారు. నల్ల రేగడి, తేలికైన ఎర్ర నేలలు అనుకూలంగా ఉంటాయన్నారు.

రకాలు: సి.ఎస్. హెచ్-5, 6, 9, 13, పి.ఎస్. హెచ్-1, ఎ.ఎస్. హెచ్-1, పి.ఎస్.వి-1, సి.ఎస్.వి-15, నంద్యాల తెల్లజొన్న 3, ఎన్.జె -2169, ఎ.జె-140 తీపిజొన్న రకాలు విత్తవచ్చు. 105 నుంచి 115 రోజుల్లో పంట చేతికి వస్తుంది. ఎకరాకు 15-20 కింటాళ్ల దిగుబడి వస్తుంది. సి.ఎస్.హెచ్ 5, 6, 9, 13 రకాల్లో కంకి కండె ఆకారంలో ఉండి బూజు తెగులు తట్టుకొంటాయి. అంతర పంటలను వేసుకోవచ్చు. ఎత్తు ఎక్కువగా పెరుగుతుంది. చొప్ప ఎక్కువగా వస్తుంది. కాండం తొలుచు పురుగును కొంత వరకు నివారిస్తుంది. గింజ తెల్లగా ఉంటుంది.

విత్తనం: ఎకరాకు 4 కిలోలు సరిపోతుంది.

విత్తనశుద్ధి : కిలో విత్తనానికి 3 గ్రా. థైరమ్ లేదా కాప్టాన్ కలిపి విత్తనశుద్ధి చేయాలి.

విత్తే ఎడం : వరుసల మధ్య 45 సెం.మీ, వరుసలో మొక్కల మధ్య 12-15 సెం.మీ. దూరంలో విత్తాలి.

ఎరువులు: పశువుల ఎరువు ఎకరాకు 4 టన్నులు వేసి ఆఖరి దుక్కిలో కలియదున్నాలి. ఎకరాకు 12 కిలోల నత్రజని, 16 కిలోల భాస్వరాన్ని విత్తేటప్పుడు, పంట మోకాలు ఎత్తు పెరిగినప్పుడు.. 12 కిలోల నత్రజనిని పైపాటుగా వేయాలి.

నీటి యాజమాన్యం : తేలిక నేలల్లో వారానికి ఒకసారి, నల్లరేగడి భూముల్లో 15 రోజులకొకసారి తడి ఇవ్వాలి. పంట పూత, గింజ పాలు పోసుకునే సమయంలో నీరు తప్పకపెట్టాలి.

అంతర పంటలు : జొన్న, కందిలను 2:1 నిష్పత్తిలో వేసుకోవచ్చు.

అంతరకృషి : విత్తిన 30 రోజులకు గుంటక లేదా దంతితో అంతరకృషి చేయడం వల్ల పొలంలో తేమ నిలిచి మొక్కలు బాగా పెరుగుతాయి. విత్తిన రెండు వారాలలోపు ఒత్తు మొక్కలను తీసేయాలి. విత్తిన తదుపరి కలుపు నివారణకు.. ఎకరాకు కిలో పెండిమిథాలిన్ 200 లీటర్ల నీటిలో కలిపి విత్తిన 3 రోజుల్లోపు పిచికారి చేయాలి. విత్తిన 15-20 రోజుల వ్యవధిలో 2, 4-డి ఎకరాకు 800 గ్రా., 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, సదాశివనగర్

కనకాంబరానికి పురుగుల బెడద



కనకాంబరంలో పురుగుల బెడద ఎక్కువని ఉద్యాన అధికారి ఎం.బబిత తెలిపారు. నివారణకు చేపట్టాల్సిన చర్యలను సూచించారు.

నులి పురుగులు: ఇవి మొక్కల వేర్లకు రంధ్రాలు చేసి బుడిపెలను కలుగజేస్తాయి. దీని వల్ల వేర్లు నీటిని, పోషకాలను కావాల్సిన మేర మొక్కకు అందించలేవు. అందువల్ల ఆకులు ముడుచుకుని ఊదారంగుకు మారుతాయి. మొక్కలు గిడసబారతాయి. పూల పరిమాణం తగ్గుతుంది. నులి పురుగులు చేసిన రంధ్రాల గుండా శిలీంధ్రాలు వేర్లలోకి చేరి ఎండుతెగులు సోకే అవకాశం ఉంది. మొక్కలు ఎండిపోతాయి.

నివారణ చర్యగా నులిపురుగులున్న పొలంలో కనకాంబరం పూలసాగు చేపట్టే ముందు, సూర్యరశ్మీకరణ చేయాలి. నాటేముందు ఎకరాకు 200 కిలోల వేప పిండి వేసుకోవాలి. నాలుగు కిలోల ఫోరేట్ లేదా 10 కిలోల కార్బోఫ్యూరాన్ గుళికలు ఇసుకతో కలిపి చల్లాలి. నులిపురుగులు సోకిన మొక్కల్ని పెరికి నాశనం చేయాలి. బంతి పూలతో పంటమార్పిడి చేస్తే నేలలో నులిపురుగుల సంఖ్య తగ్గుతుంది.

పిండినల్లి: లేత కొమ్మలు, ఆకులు, పూమొగ్గలపై తెల్లని పొర కప్పినట్టుగా ఉండే పురుగులు గుంపులుగా చేరి రసంపీల్చడంతో ఆకులు పసుపురంగుకు మారి మొక్కలు గిడసబారతాయి. ఇవి విసర్జించే తియ్యని పదార్థంపై నల్లని బూజు పెరుగుతుంది. దీని వల్ల ఆకుల్లో కిరణజన్య సంయోగక్రియ జరగక మొక్కల పెరుగుదల తగ్గుతుంది. నివారణకు లీటరు నీటికి 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ కలిపిన ద్రావణాన్ని రెండుసార్లు 15 రోజుల వ్యవధితో పిచికారి చేయాలి.

ఎండు తెగులు: ఈ తెగులు సోకిన నారు నాటడం లేదా సాగుచేసిన పొలంలో శిలీంధ్రాలు ఉండటం వల్ల ఈ తెగులు వ్యాప్తి చెందుతుంది. ఈ శిలీంధ్రానికి నులి పురుగులు తోడైనప్పుడు మొక్కలు తొందరగా ఎండిపోతాయి. ఆకులు ముందుగా కిందికి వాలుతాయి. తరువాత పసుపు రంగుకు మారి కొమ్మల చివర్లు కిందికి వంగుతాయి. మొదట వేర్ల చివర్ల వద్ద తర్వాత నేల మట్టం వద్ద కాండం కుళ్లిపోతుంది. దీన్ని కాండంకుళ్లు అంటారు. లీటరు నీటికి 3 గ్రా. కాంటాఫ్ కలిపిన ద్రావణాన్ని మొక్క మొదలు చుట్టూ భూమి తడిచేలా పోసి ఎండు తెగులును నివారించవచ్చు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: శిరిడిసాయి అనుగ్రహం కోసం గురువారం పాటించాల్సిన నియమాలు...?, ఇంట్లో ఉండాల్సిన లక్ష్మీప్రదమైన వస్తువులు.., 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: జగన్మోహిని (నరసింహరాజు, ప్రభ).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమఘుమలు 'చెనా బీట్‌రూట్ మసాలా', మీచేతి వంట 'పాలక్‌పకోడీ కర్రీ', 'బీరకాయ బొబ్బర్ల కర్రీ', జస్ట్ ఎ మినిట్ 'క్యాబేజ్ శాండ్‌విచ్' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జీన్స్–2(రిపీట్), 05-30: ఆడాళ్ళూ మజాకా: (రావులపాలెం అతివల అల్లరి ఆటల సందడి), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: జబర్దస్త్ (ఖతర్నాక్ కామెడీ షో): వినోదాల విందు... 10-30: జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 ఆనందోబ్రహ్మ రిపీట్
01:15 డీజే రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 ఈ-జంక్షన్ రిపీట్
సాయంత్రం 04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 మైకేల్ మదన్ కామరాజు
09:45 ది బ్రేకప్ కన్సల్టెంట్
10:00 ఆనందోబ్రహ్మ
10:15 డీజే
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా.8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.09:00, 10:30, మ.3:00, రా.09:00)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ.09:30, మ.2:00, సా.04:00, రా.7:00)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ.10:00, మ.2:30, రా.9:30).
- ★ విహారి (మ.12:00, సా.6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ (మ.1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగల దోపిడి (కృష్ణ, దీప), 10-00: మార్నింగ్ షో: అమ్మో బొమ్మ (రాజేంద్ర ప్రసాద్, ఉమా శంకరి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: వంశానికొక్కడు (బాలకృష్ణ, ఆమని), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: దేవా ది గ్రేట్ (సత్యరాజ్, భానుప్రియ), రాత్రి: 7-00: ఫస్ట్ షో: పంతాలు – పట్టింపులు (శోభన్‌బాబు, వాణిశ్రీ), 10-00: క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీతో గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఎగ్ ఇడ్లీ శాండ్విచ్ & హార్స్ గ్రామ్ సలాడ్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఓట్స్ అండ్ వెజిటబుల్ బాత్ & ఓట్స్ లీఫీ అండ్ ఆలూ పరోటా, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – చల్ల ఉండలు & స్వీట్ పనియారం, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – మంగుళూర్ బన్స్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – పాలక్ రాజ్మా కర్రీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - సగ్గుబియ్యం పెరుగు వడలు & టమోట రోటి పచ్చడి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (గోవన్ – హిందు క్యూసైన్) - గోవన్ కోకోనట్ కేక్, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – పొలకాయలు, మ.12.30, రా.8.45: "కా అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - పొట్లకాయ వడ కర్రీ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఆచారి రోస్టెడ్ చికెన్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (స్కివర్స్ స్పెషల్) – ఆహతీర్ తుకా హుమ్మస్ & బోహేమనియన్ డ్రెస్సింగ్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - శెనగల బిళ్ళల కర్రీ, మ.1.45, రా.7.30: పెరటి రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ – తెరియాకి చికెన్, మ.2.30: చోటా షెఫ్ – ఎగ్ పకోడి, సా.5.15: స్నాక్స్ – టమాటో పాస్తా.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: కడుపులో సునామీ... **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ షిర్డీసాయిబాబా మందిరం సుజాతానగర్, విశాఖపట్నం, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం,07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, దేశ్‌ముఖ్, రంగారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: కడుపులో సునామీ... 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 17-08-2017

SVBC (TTD)

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగళు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 అష్టలక్ష్మి అనుగ్రహం శ్రీ మాచిరాజు కిరణ్, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + లక్ష్మీ నృసింహ కరావలంబస్తోత్రం, 08-00 నేను - నాస్వామి, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం..

భక్తి TV

ఉదయం: 06-00 సాయి హారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 లక్ష్మీ వైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 సాయిగీతామృతం, 06-00 సద్గురుస్తోత్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు

ఉదయం: 07-30 శుభమస్తు, 08-00 సినిమా: రెడీ, 11-00 కామెడీ ఖిలాడీలు (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడీ ఖిలాడీలు, 05-00 జైకృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: తులసి.

మా

ఉదయం: 06-30 సిల్వర్‌స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 దిన ఫలం - రాశి ఫలాలు, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: నమో వెంకటేశ, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, 04-00 సినిమా: ఊహలు గుసగుసలాడే, **సాయంత్రం:** 05-30 ఒకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్ .

జెమిని

ఉదయం: 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: ముగ్గురు మొనగాళ్ళు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: పందెంకోడి, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు,10-00 సినిమా: శౌర్యం.

ఇంట్లో వంట చేయటం మొదలు పళ్లు శుభ్రం చేసుకోవడం, స్నానం చేయటం అన్నీ ఇంటి దాబా పైన ఉన్న ట్యాంకు నీటితోనే. మరి ఈ ట్యాంకుల్లో ఎంతవరకు శుభ్రత పాటిస్తున్నామన్నది కీలకమే. మన ఇంటిలో మనం వాడే నీటిపై కనీస జాగ్రత్తలు తీసుకోకపోతే రోగాలను 'కొని' తెచ్చుకున్నట్లే.. ఇదే విషయమై 'న్యూస్‌టుడే' పలువురి ఇంటి దాబాలపై వెళ్లి పరిశీలన చేసింది. కాగా.. చాలా వరకు ట్యాంకుల్లో నాచు పట్టి ఉంది. కొన్నింటిలో కీటకాలు, పురుగులు దర్శనమిచ్చాయి. మరికొన్నింటిని ఎప్పుడూ తెరిచి ఉంచటంతో దుమ్ము, ధూళి పడి పూర్తి కలుషితం అయినట్లు కనిపించాయి. ఇదే నీటిని అన్నింటికి వాడుతుండటం విచిత్రం.

ట్యాంకుల్లో చూశారా..

- అదే నీటిలోనే క్రిములు, కీటకాలు నిల్వ
- ఇంట్లో నిత్యం వాడే నీరు కలుషితం
- నెలకోసారి శుభ్రం చేయకుంటే రోగాలు వెంటే



ఏదైనా వస్తువు కొనేముందు ఒకటికి రెండుసార్లు పరిశీలిస్తాం. మార్కెట్లో కూరగాయలు కొనాలంటే పురుగులు పట్టినవి ఉంటే వాటి జోలికి వెళ్లం. హోటల్‌లో భోజనం చేయాలన్నా.. బయట నీరు తాగాలన్నా ఒకటికి రెండుసార్లు ఇలాగే పరిశీలిస్తాం. కానీ, మన ఇంట్లోనే మనం నిత్యం వాడే నీటిని పరిశీస్తున్నామా ? అనే విషయాన్ని తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

న్యూస్‌టుడే, ఇందూరు సిటీ



పూర్తిగా మూసి ఉన్న ఓ నీటి ట్యాంకు

ప్రస్తుతం దాబాపైనే నీటి ట్యాంకులను నిర్మిస్తున్నారు. రోజుకు సరిపడా నీటి ట్యాంకుని ఇంటి నిర్మాణం సమయంలోనే ఏర్పాటు చేస్తున్నారు. ఉదయం లేక సాయంత్రం సమయంలోనే బోరు మోటారు ద్వారా నీటిని నింపితే రోజంతా నీటికి డోకా ఉండదు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరు ట్యాంకుల ఏర్పాటుపైనే ఎక్కువ దృష్టి సారిస్తున్నారు. గతంలో కుళాయిల ద్వారా ఆధారపడి నీటి వినియోగం ఉండేది. ప్రస్తుతం ఇంటింటికీ బోర్ల తవ్వకాలు చేపడుతుండటంతో కుళాయిల వైపు ఎవరు వెళ్లట్లేదు. ఇంట్లో బోరు వేయగానే ఇంటి దాబాపైన సిమెంట్ లేక సింథటిక్ ట్యాంకులను ఏర్పాటు చేయించుకుంటున్నారు.

పట్టణాల్లో ప్రతి ఇంటికి

నిజామాబాద్ జిల్లా కేంద్రంతో పాటు ఆర్మూర్, బోధన్ పట్టణాల్లో దాదాపు ప్రతి ఇంటికి విడిగా ట్యాంకు ఉంది. అయితే ఏళ్ల నాటి కాలనీల్లో మాత్రం పలు ఇళ్లకు ట్యాంకులను ఏర్పాటు చేసుకోలేదు. కొత్త కాలనీల్లో ఉన్న ప్రతి ఇంటికి కూడా ప్రత్యేకంగా వీటిని ఏర్పాటు చేస్తున్నారు.

శుభ్రంగా ఉంచట్లేదు



ఎప్పుడో ఏళ్లనాడు నిర్మించిన ట్యాంకుల ద్వారానే నీటి వినియోగం జరుగుతోంది. అయితే వీటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తుండాలి. కాని దీనిని చాలా మంది పట్టించుకోవటం లేదు.

☛ క్రిములు, కీటకాలు నీటిలోనే నిల్వ ఉంటున్నాయి. ☛ ట్యాంకు అడుగు భాగాల్లో నాచు పట్టి ఉంటోంది. ☛ పక్షులు, బల్లులు ట్యాంకుపై వాలి ఇందులోనే మల విసర్జన చేస్తున్నాయి. ☛ పలు ట్యాంకుల్లో నెలల తరబడిగా నీటి నిల్వ ఉంటోంది. తిరిగి అదే నీటిని వినియోగిస్తున్నారు.

☛ ట్యాంకుని పైభాగంలో మూసి ఉంచకపోవటం వల్ల దుమ్ము, దూళి అందులో వచ్చి చేరుతోంది. ☛ ప్రధాన రోడ్లకు సమీపంలో ఉన్న ట్యాంకుల్లో ధూళికణాలు వచ్చి పడుతున్నాయి.

పల్లెల్లో తక్కువే

ప్రస్తుతం పట్టణాల్లోనే ట్యాంకుల వినియోగం ఎక్కువగా ఉంది. పల్లెల్లో నేటికీ కుళాయిల ద్వారా సరఫరా అయ్యే నీటిని వాడుతున్నారు. నీటి సరఫరా కూడా పుష్కలంగా ఉంటుండటంతో ట్యాంకుల ఏర్పాటుపై దృష్టి పెట్టట్లేదు. అయితే కొత్తగా నిర్మిస్తున్న ఇళ్లకు మాత్రం ట్యాంకుని ముందు జాగ్రత్తగా ఏర్పాటు చేస్తున్నారు.


పరిశీలన

రోగాలను కొన్నట్లే..

కలుషితమైన నీటితో వంట చేయటం రోగాలకు దారి తీసినట్లే అవుతుందని వైద్యులు చెబుతున్నారు. చాలామంది ట్యాంకుల నీటితోనే వంట తయారు చేస్తున్నారు. బియ్యం కడుగటం మొదలు కూరగాయలు శుభ్రం చేయటం ఈ నీటితోనే జరుగుతోంది. ఇలాంటి సమయంలో ఆ నీటిలో వచ్చే క్రిములు గాని బ్యాక్టీరియాలు గాని వెంబడే విడిచి వెళ్లవు. ప్రత్యేకించి కోడి, మేక మాంసాన్ని శుభ్రం చేసే సమయంలో ఈ నీటిలో ఉండే బ్యాక్టీరియాలు మాంసానికి అతుక్కొని ఉండిపోతాయి.

బహుళ అంతస్తుల్లోను..

బహుళ అంతస్తుల్లో భవనం నిర్మాణానికి ముందే కింది భాగంలో ట్యాంకులు నిర్మిస్తున్నారు. తిరిగి వీటిని తెరవటం గాని శుభ్రం చేయటం గాని జరగట్లేదు. ఏదైనా మరమ్మతులు చేయాల్సి వస్తే ఏళ్ల కాలానికి మ్యాన్‌హోల్‌ను తీస్తున్నారు. అప్పటి వరకు వీటి జోలికి వెళ్లట్లేదు. మరో విచిత్రమేమిటంటే కనీసం ఏడాదిలో ఒక్కసారైనా కూడా ఇందులోని నీటిని పూర్తిగా ఖాళీ చేయటం లేదు. అందులో నీరు ఉండగానే కొత్త నీటిని నింపి వదిలేస్తున్నారు.



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్‌లోని ఓ కాలనీకి వెళ్లి 50 ఇళ్లను పరిశీలన చేయగా.. అన్ని ఇళ్లలో ట్యాంకులు ఉన్నాయి. ఇందులో 10 ట్యాంకులను పూర్తిగా మూసి ఉంచారు. మరో 40 ట్యాంకులు తెరిచే ఉన్నాయి. వీటిలో అన్ని ట్యాంకుల్లోను పైభాగం నుంచి దుమ్ము, ధూళి, చెత్త పడి ఉంది. వర్షా కాలం కావటంతో క్రిములు, కీటకాలు, బ్యాక్టీరియాలు దర్శనమిచ్చాయి.

హోటళ్లలో ఏమేరకు?

హోటళ్లలో నీటి వినియోగం ఏమేరకు ఉంటుంతో ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. వీటిలో కొందరు ఇదే నీటితో నేరుగా వంటలు కూడా చేస్తుంటారు. ఈ నేపథ్యంలో వీటి ట్యాంకులు అత్యంత శుభ్రంగా ఉంచి తీరాలి. కాని ఎవరు కూడా శుభ్రతపై దృష్టి పెట్టట్లేదు.

పెద్దగా ఖర్చు ఉండదు

ట్యాంకులను నెలకోసారి శుభ్రం చేసినా కనీసం రూ. 500 కూడా అవ్వదు. మనమే స్వయంగా ట్యాంకులను శుభ్రం చేసుకోవచ్చు. ఇది సాధ్యం కాని వాళ్లు ఎవరినైనా కూలీలను పెట్టుకొని శుభ్రం చేయించుకొంటే బాగు. మొదట నీళ్లని వదిలేసి ఆ తర్వాత అన్నివైపులా, అడుగు భాగాల్లో బ్లీచ్ పౌడర్‌తో శుభ్రం చేయటం సులువైన మార్గం.



ఇవీ తప్పనిసరి

☛ కనీసం ప్రతీ పది రోజులకు ఒకసారి ట్యాంకు నీటిని మొత్తం ఖాళీ చేసి కొత్తగా నీరు నింపాలి. ☛ నెలకోసారి ట్యాంకుని పూర్తిగా శుభ్రం చేయాలి. ☛ ఎల్లప్పుడు పైభాగాన్ని మూసి ఉంచాలి. ☛ వర్షాకాలంలో పురుగులు, క్రిములు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ☛ నాచు పట్టకుండా బ్లీచ్‌తో తరుచూ శుభ్రం చేస్తూ ఉండాలి.

అతిసారానికి దారితీసే ప్రమాదం

-డాక్టర్ విద్య, డిప్యూటీ డీఎంహెచ్‌వో బోధన్

కలుషిత నీటితో వంట చేయటం, ఇతర అవసరాలకు వాడటం అంత మంచిది కాదు. ముఖ్యంగా క్రిములు, బ్యాక్టీరియాలు ఉన్న నీటిని వాడటం వల్ల అతిసారం వస్తుంది. వాంతులు, విరోచనాలు వస్తుంటాయి. ఎక్కువ కాలం ఇదే నీటిని వాడే వారికి శరీరంపై తీవ్ర దుష్పరిణామాలుంటాయి. ప్రత్యేకించి నాచు పట్టి ఉన్న ట్యాంకుల నీటిని వాడటం జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపుతుంది. విషజ్వరాలు ఇతర రోగాలకు దారితీసే అవకాశాలు ఎక్కువ.

మొత్తం జనాభా:	మొత్తం నివాసాలు:	దాబాపైన నీటి ట్యాంకులు ఉన్న ఇళ్లు:	పక్కాగా శుభ్రం చేస్తున్న వారు:
15.71 లక్షలు	3.69 లక్షలు	సుమారు 2.10 లక్షలు	కేవలం 10 శాతమే

తెవివిలో వసతిగృహాలు పునఃప్రారంభం

తెవివి క్యాంపస్(డిచ్‌పల్లి), న్యూస్‌టుడే: తెలంగాణ విశ్వవిద్యాలయంలోని వసతిగృహాలు బుధవారం పునఃప్రారంభమయ్యాయని వర్సిటీ చీఫ్ వార్డెన్ సాయిలు బుధవారం తెలిపారు. మొదటి ఏడాదిలో అడ్మిషన్ తీసుకుని డిపాజిట్ చెల్లించిన విద్యార్థులకు, రెండు, మూడో ఏడాదిలోకి అడుగిడుతున్న వారికి, తమ వసతిగృహ బకాయిలు చెల్లించిన వారికి వెంటనే మెస్ వసతి కల్పిస్తామన్నారు. వర్సిటీలో మెస్ బకాయిలు రూ. 2 కోట్లకు పైగా పేరుకుపోవడంతో వసతిగృహాల నిర్వహణ కష్టంగా మారిందన్నారు. విద్యార్థులు తమ బకాయిలు చెల్లించాలని సూచించారు. వసతిగృహాల నిర్వహణలో పూర్తి ప్రక్షాళన చేస్తున్న క్రమంలో నాన్-బోర్డర్స్‌ను అనుమతించేది లేదని స్పష్టం చేశారు. విద్యార్థులంతా సహకరించి తమ బకాయిలు చెల్లించి వసతి పొందాలని చీఫ్ వార్డెన్ పేర్కొన్నారు.